

ఎంసీహెచ్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



- రోజూ నిర్వహించే ప్రసవాలపై ఆరా
- పేయింగ్ గదులను వినియోగించుకోవాలని సూచన
- ఆసుపత్రిని శుభ్రంగా ఉంచాలని ఆదేశం
- వార్డుల్లో కలయతిరిగిన మాణిక్కరాజ్

4

ఎంసీహెచ్ భవనంలో కలయతిరిగి పరిశీలిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్

పంటలు ఎండుతున్నాయ్!

తొలకరి వర్షాలు ఆశాజనకంగా కురిశాయి. కాలం బాగుంటుందని రైతులు భావించారు. అధిక విస్తీర్ణంలో వివిధ పంటలను వేశారు. అయితే జూలైలో వరుణుడు ముఖం చాటేశాడు. జిల్లా అంతటా సాధారణ స్థాయి వర్షపాతం కూడా నమోదు కాలేదు. ఓవైపు ఎండలు మండుతున్నాయి. వేసిన పంటలు వాడుతున్నాయి. రైతుల్లో గుబులు మొదలయింది. ఈ వారం రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే నిండా మునిగిపోతామంటూ వారు ఆందోళన చెందుతున్నారు.

పక్షం రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు

సాధారణ వర్షపాతమూ కరువే.. అధికమవుతున్న ఎండల తీవ్రత

వాడుముఖం పడుతున్న పంటలు.. ఆందోళకు గురవుతున్న రైతులు

ఈసారీ కరువు తప్పదేమోనని ఆందోళన

5



ఖేడ్ మండలం శేరి తండాలో వాడుముఖం పట్టిన పెసర





తహెర్‌ఖాన్ శివారులో ఎండిన వరి తుకాలు

సకాలంలో స్కాలర్‌షిప్పులు అందజేయాలి

- ఆ బాధ్యత కళాశాలలదే
- ఉపకారవేతనం రాలేదని ఏ విద్యార్థీ బాధపడొద్దు
- జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

3



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ వెంకటేశ్వర్లు

'వంద పడకల'కు గ్రహణం

- వైద్యుల కొరతతో అందని కార్పొరేట్ వైద్యం
- నర్సులు ఫుల్... వైద్యులు నిల్
- అంబులెన్స్ ఉన్నా డ్రైవర్ లేని దుస్థితి
- టెక్నీషియన్ లేక మూలన పడిన స్కానింగ్‌మిషన్
- ప్రైవేటు ల్యాబ్‌ల దందాకు సిబ్బంది సహకారం?
- పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిని వీడని సమస్యలు

10

సమస్యలకు నిలయంగా మారిన వందపడకల ఆసుపత్రి



టెట్ ఫలితాలు విడుదల

- పేపర్-2లో భారీగా తగ్గిన ఉత్తీర్ణత
- పేపరు-1లో సగానికి పైగా పాస్

3లో

ఇంటర్వ్యూ



విద్యుత్‌ను వృథా చేయొద్దు

• సిద్దిపేట జిల్లా విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్‌బాబు

సిద్దిపేట మునిసిపాలిటీ : విద్యుత్‌ను వృథా చేయకుండా అవసరం మేరకు వాడుకోవాలని జిల్లా విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కరుణాకర్‌బాబు 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో తెలిపారు.

జిల్లాలో ఎన్ని వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి ?

సిద్దిపేట జిల్లాలో మొత్తం లక్షా 34 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి.

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పడుతున్న అదనపు భారం ఎంత?

ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల కచ్చితమైన లెక్క తెలియట్లేదు. ఈ రెండు రోజులలో ఒక మిలియన్ అదనపు యూనిట్ల వాడకం మాత్రం పెరిగింది.

జిల్లాలో ఉన్న మొత్తం సబ్‌స్టేషన్లు, ఫీడర్ల సంఖ్య ఎంత?

జిల్లాలో మొత్తం 139 సబ్‌స్టేషన్‌లు ఉన్నాయి. 132/33 కేవీ స్టేషన్‌లు 12 ఉన్నాయి. ఇండోర్ సబ్ స్టేషన్ ఒకటి ఉన్నది. 33 కేవీ ఫీడర్లు 65 వరకు ఉన్నాయి. మొత్తం ట్రాన్స్‌ఫార్మర్లు 25 వేలు ఉన్నాయి.

సాగుకు 24 గంటల సరఫరా దృష్ట్యా రైతులకు ఇచ్చే సూచనలు ?

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా ఉన్నందువల్ల వారు మొదటగా ఆటోమెటిక్ స్టార్టర్‌లను ఉపయోగించుకోకూడదు. వారి వారి పంటలకు అవసరమున్నంత మేరకే నీటి వినియోగం నిమిత్తం విద్యుత్‌ను వాడుకోవాలి. విద్యుత్‌ను వృథా చేయరాదు.

సంస్కృతి

- ఏడేళ్లుగా భక్తిగీతాలు, భజన కార్యాక్రమాల
- ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తున్న తిరుమల తిరుపతి భజన మండలి
- ఏదాదికి రెండుసార్లు తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తనతో ప్రదర్శన
- రెండు నెలలకోసారి భద్రాచలం రాములోరి చెంత భజన
- పలు పోటీల్లో పాల్గొన్న బృంద సభ్యులు
- రాష్ట్ర స్థాయిలో సాధించిన బహుమతులు కైవసం



భజన మండల పోటీల్లో పాల్గొన్న తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు (ఫైల్)

వేడుకుందామా..!

హుస్నాబాద్ : భజన గీతాలతో మన సంస్కృతి సంప్రదాయాలను చాటిచెబుతున్నారు హుస్నాబాద్ పట్టణానికి చెందిన తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు. తమ ప్రదర్శనలతో ఈ ప్రాంతానికి వన్నె తెస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రల్లో ఈ భజన మండలి ఆధ్వర్యంలో వందలాది ప్రదర్శనలు ఇచ్చారు.ఇంతే కాదు భజన పోటీల్లో తమ ప్రతిభను కనబర్చి బహుమతులను సాధిస్తూ ప్రముఖుల మన్ననలను పొందుతున్నారు. ముఖ్యంగా ఆలయాల్లో భక్తి గీతాలతో భజనలు చేస్తూ ఆధ్యాత్మికత చింతనను పెంపొందిస్తున్నారు. భజనతో భగవన్నామ స్మరణ చేస్తే మనస్సు ఉల్లాసంగా ఉండటమే కాకుండా ఎంతో పుణ్యం దక్కుతుందని పేర్కొంటున్నారు భజన బృందం సభ్యులు.

2010 సంవత్సరంలో హుస్నాబాద్ పట్టణంలో తిరుమల తిరుపతి భజన మండలిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నిత్య సాధన చేస్తూ రాష్ట్రస్థాయిల్లో మంచి భజన మండలిగా గుర్తింపు తెచ్చుకున్నారు. డోలక్, కంజర, తాళాలు, గజ్జెలు, హార్మోనియం వాయిద్యాలతో లయబద్ధంగా కీర్తనలు పాడుతూ ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్నారు. వినాయక నవరాత్రోత్సవాలు, దేవి నవరాత్రోత్సవాలు, సత్యానారాయణ వ్రత పూజలు, ఆలయాల్లో భక్తి కార్యక్రమాలు, సంతాప సభలు వంటి కార్యక్రమాల్లో భజన ప్రదర్శనలు ఇస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమానికి ఆలయ అధికారుల ఆహ్వానం మేరకు సంవత్సరంలో రెండుసార్లు భజన సంకీర్తన ప్రదర్శనలు ఇస్తున్నారు. భద్రాచల రాములవారి ఆలయంలో రెండు నెలలకోసారి భజనలు చేసి వస్తున్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రదర్శనలు ఇచ్చామని మండలి సభ్యులు తెలిపారు. ప్రతి సోమవారమూ హుస్నాబాద్ పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయంలో, ప్రతి శనివారమూ పార్థసారధి గీత మందిరంలో భజనలతో నిత్య సాధన చేస్తుంటారు.

18 మంది భజన మండలి సభ్యులు

తిరుమల తిరుపతి భజన మండలిలో 18 మంది సభ్యులున్నారు. మండలికి అధ్యక్షుడిగా బొద్దుల శ్రావణ్‌కుమార్, కార్యదర్శిగా శ్రీమంతుల నరేంద్రచారి, ఉపాధ్యక్షుడిగా బొద్దుల లింగయ్య, సభ్యులుగా పొదిల వెంకటేశం, కొత్తపల్లి రాజేందర్, నన్నె కిషన్, సంఘ రాజశేఖర్, కట్టోజు శ్రీనివాసచారి, మోర శ్రీహరి, కన్నోజు చొక్కాచారి, ధర్మపురి శ్రీకాంత్, కనపర్తి సత్యనారాయణ, శ్రీమంతుల రాజు, బోగ మహేశ్వర్, చిలుక రమేష్, మ్యాన కనుకయ్య, శివకుమార్‌లున్నారు.



భజన చేస్తున్న తిరుమల తిరుపతి భజన మండలి సభ్యులు (ఫైల్)

భజన కళను కాపాడుకునేందుకే




అంతరించి పోతున్న భజన కళను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఏడు సంవత్సరాల క్రితం ఈ భజన మండలిని ఏర్పాటు చేశాం. నిత్యం సాధన చేస్తూ వందలాది ప్రదర్శనలు ఇచ్చాం. డబ్బుల కోసం కాకుండా భగవన్నామస్మరణకు ఈ కళ ఎంతో దోహదం చేస్తుంది. భజన అంటే వృద్ధులే ఉంటారని అంటారు. కానీ మా భజన మండలిలో చాలా మంది యువకులే ఉన్నారు. ఒక గంట భజన చేస్తే మనస్సు ఆనందంగా ఉంటుంది. ఈ కళకు ప్రభుత్వం చేయూతను అందించాలని కోరుతున్నాం.

- బొద్దుల శ్రావణ్‌కుమార్, భజన మండలి అధ్యక్షుడు,హుస్నాబాద్

పీఎఫ్ కార్యాలయానికి శాశ్వత భవనం నిర్మించాలి

ఉద్యోగపర్వం

• ఏఐసీటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్‌రావు



పటాన్‌చెరు : జిల్లాకు చెందిన లక్షలాది కార్మికులకు ఉపయోగపడుతున్న పటాన్‌చెరు పీఎఫ్ ప్రాంతీయ కార్యాలయానికి పక్కా భవనం నిర్మించాలి. రెండున్నర దశాబ్దాలుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న పీఎఫ్ కార్యాలయానికి శాశ్వత భవనాన్ని నిర్మించడంలో ప్రభుత్వాలు దారుణంగా విఫలమయ్యాయి. గతంలో అమీన్‌పూర్‌లో స్థలం కేటాయించామని ప్రకటించినా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. పటాన్‌చెరులో అద్దెభవనంలో కొనసాగుతున్నా ఎప్పుడు ఖాళీ చేయాల్సి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నది. గతంలో భవన యజమాని అగ్రిమెంట్ పూర్తి కాగానే ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తే బర్కత్‌పురాలోని ప్రధాన కార్యాలయానికి తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అనేక పోరాటాలు చేసి పీఎఫ్ కార్యాలయం తరలివెళ్లకుండా అడ్డుకున్నాం. ప్రస్తుత ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకుని పక్కా భవనాన్ని ఇక్కడే శాశ్వతంగా నిర్మించి ఇస్తే కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

భక్తుల కోర్కెలు తీర్చే లక్ష్మీనారాయణుడు

భక్తి

కొండాపూర్ : అతి పురాతనమైన ఆలయం కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలోని లక్ష్మీనారాయణుడి దేవాలయం. ఈ ఆలయాన్ని గ్రామస్థులు ఏకమై పునర్నిర్మించారు. భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణ స్వామిని కొలిస్తే కోరిన కోర్కెలను త్వరగా నెరవేరతాయని భక్తుల నమ్మకం. లక్ష్మీనారాయణ స్వామి ఆలయం అత్యంత శ్రేష్టమైన ఆలయం. ప్రతి రోజూ ఆలయ ప్రాంగణమంతా గోవిందనామ స్మరణతో మార్మోగుతుంది. ఇటీవలే ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టిన తర్వాత వేద బ్రాహ్మణులతో లక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన అత్యంత వైభోవోపేతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి రోజూ స్వామివారికి ధూప దీప నైవేద్యం సమర్పిస్తూ ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఆలయానికి గ్రామస్థులే కాకుండా జిల్లా సరిహద్దుల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తున్నారు.



టెట్ ఫలితాలు విడుదల

• పేపర్-2లో భారీగా తగ్గిన ఉత్తీర్ణత శాతం

సంగారెడ్డి అర్బన్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు శుక్రవారం సాయంత్రం విడుదలయ్యాయి. జిల్లాలో డీఈడీ అభ్యర్థులు రాసిన పేపర్-1 పరీక్షలో 4,271 అభ్యర్థులకు గాను 2,355 మంది ఉత్తీర్ణులయ్యారు. బీఈడీ అభ్యర్థులు రాసిన పేపర్-2 పరీక్షలో 7,374అభ్యర్థులకు గాను 1,313 ఉత్తీర్ణులయ్యారు. పేపర్-1 పరీక్షలో 55.14 ఉత్తీర్ణత శాతం నమోదు కాగా, పేపర్-2 పరీక్షలో 17.81 ఉత్తీర్ణత శాతం నమోదైంది. పేపర్-1తో పోలిస్తే పేపర్-2 పరీక్షలో ఉత్తీర్ణత శాతం భారీగా తగ్గింది.

ఎంప్లాయిమెంట్ కార్డుల పునరుద్ధరణ

సంగారెడ్డి అర్బన్: కాలం చెల్లిన ఎంప్లాయిమెంట్ కార్డులు పునరుద్ధరణ చేపట్టనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి-2000సంవత్సరం నుంచి డిసెంబర్ 2017 మధ్య కాలంలో గడువు ముగిసిన కార్డులు పునరుద్ధరణ చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

యువకుడి ఆత్మహత్య

రాయికోడ్: మండల పరిధిలోని నలంపల్లి గ్రామానికి చెందిన దూదేకుల సోఫీ(24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. నలంపల్లికి చెందిన సోఫీ కుటుంబ కలహాలతో గురువారం పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. సోఫీ భార్య శహనాభి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఆటో బోల్తా పడి మహిళ మృతి

• మరో నలుగురికి స్వల్ప గాయాలు

• పస్తాపూర్ శివారులో ఘటన



రత్నమ్మ మృతదేహం

జహీరాబాద్: మండలంలోని పస్తాపూర్ గ్రామ శివారులోని బైపాస్ వద్ద గురువారం రాత్రి ఆటో బోల్తా పడిన సంఘటనలో రత్నమ్మ(65) అనే మహిళ మృతిచెందిందని రూరల్ పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం... జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామానికి చెందిన రత్నమ్మ ఆటోలో పస్తాపూర్ నుంచి జహీరాబాద్ వైపునకు వస్తున్న క్రమంలో బైపాస్ వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడింది. రత్నమ్మ అక్కడిక్కడే మృతిచెందగా మరో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి



అశోక్ మృతదేహం

కొండాపూర్: పెద్దాపూర్ సమీపంలో 65వ నంబర్ జాతీయ రహదారిపై ఈ నెల 1వ తేదీన జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడిన యువకుడు హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడని ఎస్ఐ బాలస్వామి తెలిపారు. వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం ఎన్కతల గ్రామానికి చెందిన అశోక్ ముదిరాజ్(30) ఈ నెల 1న సదాశివపేట మండలం ముబారక్‌పూర్ గ్రామానికి వెళ్లి తిరిగి వికారాబాద్‌కు వెళ్తుండగా తోగర్‌పల్లి సమీపంలో ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ముదిరాజ్ భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రైవర్ అజాగ్రత్తతో కార్మికుడి మృతి?

• పీఆర్‌జీ కంపెనీ ఎదుట కార్మికుల ధర్నా

చిన్నకోడూరు: చిన్నకోడూరు మండలం అల్లిపూర్ గ్రామ శివారులోని పీఆర్‌జీ కంపెనీలో పని చేస్తున్న అబ్దుల్ అన్సారి అనే కార్మికుడిని శుక్రవారం టిప్పర్ డ్రైవర్ అజాగ్రత్తగా వాహనాన్ని నడిపి ఢీకొట్టడంతో మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్షమే అన్సారి మరణానికి కారణమని ఇరిగేషన్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, వ్యవస్థాపక అధ్యక్షుడు కేసరి ప్రభాకర్ ఆరోపించారు. డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌జీ కంపెనీ ఎదుట వారి అధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. అన్సారి నిద్రపోతున్న సమయంలో డ్రైవర్ అజాగ్రత్తగా టిప్పర్‌ను నడిపి ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాడన్నారు. అన్సారి కుటుంబానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

కళాశాలలే ఉపకార వేతనాలు అందించాలి

• జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు

సంగారెడ్డి అర్బన్: విద్యార్థులు ఉపకార వేతనం అందక ఇబ్బంది పడకూడదని, సకాలంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాల్సిన బాధ్యత సంబంధిత కళాశాలలపై ఉందని జాయింట్ కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉపకార వేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన పిమ్మట, మంజూరైన ఉపకార వేతనాన్ని విద్యార్థులకు అందజేసే బాధ్యత ఆయా కళాశాలలదేనని ఆయన తెలిపారు. పలువురు విద్యార్థులు ఉపకార వేతనాలు మంజూరైనా తమ బ్యాంకు ఖాతాలో జమ కావడం లేదని ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. ఇక ముందు ఏ ఒక్క విద్యార్థి స్కాలర్‌షిప్ రాలేదని బాధపడకూడదని, స్కాలర్‌షిప్‌ల కోసం ఫిర్యాదులు అందకూడదని ఆయన స్పష్టం చేశారు. యూటిలైజేషన్ సర్టిఫికెట్లు పంపడంలో పలు కళాశాలలు జాప్యం చేస్తున్నాయని, త్వరితగతిన యూసీలను పంపాలని సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లకు జేసీ సూచించారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో సమర్పించిన ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో సమర్పించాలని ఆయన ఆదేశించారు. సాంఘీక సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ మాట్లాడుతూ ఫ్రెష్, రెన్యూవల్ స్కాలర్ షిప్ దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటవెంటనే పంపాలన్నారు. రెన్యూవల్‌కు సంబందించిన దరఖాస్తుల పెండింగ్‌కు కారణాలు తెలుపాలన్నారు. స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోని విద్యార్థులందరికీ అవగాహన కల్పించాలన్నారు. సకాలంలో దరఖాస్తులను పంపాలని సూచించారు. ప్రతి తరగతికి ఓ అథంటిక్ అధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు కళాశాలలో చేరిన వెంటనే స్కాలర్‌షిప్‌లకు ఈ-పాస్‌లో ఎన్‌రోల్ చేసుకోవాల్సిందిగా తెలియజేయాలన్నారు. దరఖాస్తులు ఫార్వర్డ్ చేసే ముందు యాజమాన్యం వారు క్షుణ్ణంగా పరిశీలించి పంపాలన్నారు. ఉపకార వేతనాలు మంజూరైనా విద్యార్థుల ఖాతాలో జమ కానట్లైతే ఖాతా నెంబరు, ఆధార్ వివరాలను పరిశీలించాలని తెలిపారు. ఫ్రెష్ స్కాలర్‌షిప్స్ కోసం విద్యార్థులు దరఖాస్తులో ఆధార్, మొబైల్ నెంబర్లు, ఈమెయిల్ ఐడి, మీసేవ నుంచి పొందిన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంక్ ఖాతా, కౌన్సిలింగ్ అలాట్‌మెంట్ లెటర్, 50 కేబీ సైజ్ ఫొటో స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, అదే విధంగా ఉపకార వేతనాలు పొందుటకు అర్హత లేని దరఖాస్తులను ఏ విధంగా పరిశీలించాలన్న విధానాన్ని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆశన్న, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖల ప్రతినిధులు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్, మెడికల్, ఇంజనీరింగ్ తదితర కళాశాలల ప్రిన్సిపాళ్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కళాశాలల ప్రిన్సిపాళ్లు

అమ్మకానికి రాజీవ్ స్వగృహ రెడీ

• 10న వెబ్‌సైట్ ప్రారంభం

• ఆ వెంటనే బుకింగ్ ప్రక్రియ షురూ

• రూ. 10 వేలు చెల్లిస్తే ఫ్లాట్ రిజర్వ్

• 15 రోజుల్లోగా ఫ్లాటు విలువలో 25% కట్టాలి

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఫ్లాట్ల అమ్మకానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్‌ను ఈ నెల 10వ తేదీన సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించనున్నారు. రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను ఆన్‌లైన్‌లో ఓపెన్ బుకింగ్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన విషయం విదితమే. తొలి దశలో భాగంగా బండ్లగూడ, పోచారంలోని ఫ్లాట్లను విక్రయించనున్నారు. బండ్లగూడలో 2,245 ఫ్లాట్లు, పోచారంలో 1,474 ఫ్లాట్లు ఉన్నాయి. బండ్లగూడలోని ఫ్లాట్లలో నిర్మాణం పూర్తైన వాటికి చదరపుటడుగుకు రూ. 1,900 చొప్పున, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, 'రాజీవ్ స్వగృహ' పోచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ. 1,700, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్లను రూ. 1,500 చొప్పున విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక 10వ తేదీనుంచి ఫ్లాట్ల బుకింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఫ్లాట్లను బుక్ చేసుకునే ఉద్యోగులు ముందుగా రూ. 10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఆ ఫ్లాట్ సంబంధిత ఉద్యోగి పేరుమీద రిజర్వ్ అవుతుంది. తర్వాత ఆ ఫ్లాటు విలువలో 25 శాతాన్ని 15 రోజుల్లోగా, 50 శాతాన్ని నెల రోజుల్లోగా, మిగిలిన 25 శాతాన్ని రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాల్సి ఉంటుంది. ఇక వాహన పార్కింగ్ స్థలం కోసం అదనంగా చెల్లించాలి. ఏ స్థాయి ఉద్యోగి అయినా కూడా ఫ్లాట్లను కొనుగోలు చేయొచ్చు. '010' పద్దు ద్వారా వేతనాలు పొందుతున్న ఉద్యోగులకు మాత్రం రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను కొనుగోలు చేసేందుకు అవకాశం లేదు. కాగా వార్షికాదాయం రూ. 6 లక్షల లోపు ఉన్న ఉద్యోగులు.. 600 చదరపుటడుగుల ఫ్లాట్లను కొనుగోలు చేయాలనుకుంటే.. వారికి వడ్డీ లేని రుణం అందుతుంది. ఈ వడ్డీని కేంద్రం భరిస్తుంది. రుణం కింద... ఉద్యోగికి అతని 60 నెలల మూల వేతనానికి సరిపోను మొత్తాన్ని బ్యాంకులు అందిస్తాయి. రాజీవ్ స్వగృహ ఫ్లాట్లను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును టీఎస్ఆర్ఎస్సీ అప్పులను ప్రభుత్వం తీర్చనుంది.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య



రాజు (ఫైల్)

కూకట్‌పల్లి: డబ్బు సంపాదించి ఇంటికి పంపించలేకపోతున్నానని మనస్తాపం చెందిన ఓ యువకుడు కూకట్‌పల్లిలో మూడంతస్తుల భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం మైకోడు గ్రామానికి చెందిన కమ్మరి సంగన్న కుమారుడు రాజేష్‌చారి అలియాస్ రాజు(21) కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీలోని సాయినాథ్ టీ స్టాల్‌లో కొంతకాలంగా పనిచేస్తున్నాడు. కౌంటర్లో కూర్చుని లావాదేవీలు నిర్వహిస్తుంటాడు. నగదు లావాదేవీలు సరిగా జరపకపోవడంతో తేడా రావడంతో తన జేబు నుంచి డబ్బు కట్టేవాడు. తాను డబ్బు సంపాదించి ఇంటికి పంపించలేకపోతున్నానని బాధపడుతుండేవాడు. గురువారం కూడా నగదు లావాదేవీల్లో తేడా రావడంతో టీ స్టాల్ యజమాని వందలించాడు. రాజు.. తమ్ముడు సతీష్‌కు విషయం చెప్పి బాధపడ్డాడు. టీస్టాల్ మూసిన తర్వాత రాజు తాగిన మత్తులో షాపు ఉన్న భవనం మూడో అంతస్తు ఎక్కి కిందకు రాలేదు. సతీష్ కొద్ది సేపటి తర్వాత భవనంపైకెళ్లి చూడగా.. రాజు కనిపించకపోవడంతో ఇంటికెళ్లిపోయాడు. మృతదేహం శుక్రవారం ఉదయం భవనం వెనుకవైపు కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. రాజు గురువారం రాత్రే ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ నారాయణసింగ్ తెలిపారు.

ఆస్పత్రిలో పేయింగ్ గదులు వినియోగించుకోవాలి: కలెక్టర్

- ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలి
- ఎంసీహెచ్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- రోజూ జరుగుతున్న ప్రసవాలపై ఆరా
- పలు వార్డులు కలియ తిరిగిన జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్


మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్

సంగారెడ్డి అర్బన్ : మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలోని పేయింగ్ గదులు అన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రి ప్రాంగణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్ ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలో అన్ని వార్డులను కలియ తిరిగిన ఆయన ఆస్పత్రికి ప్రసవాల కోసం వస్తున్న వారికి సరైన వైద్య సేవలు అందుతున్నాయా అన్న వివరాలను ఆరా తీశారు. మాతా శిశు ఆరోగ్యం కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి రోజుకు ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను అడుగగా, అంతకు ముందు రోజుకు 15 నుంచి 16 ప్రసవాలు జరిగేవని కేంద్రం ప్రారంభమైన నాటి నుంచి రోజుకు 25 ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు. ఆరోగ్య కేంద్రంలోని పడకలన్నీ నిండుగా ఉన్నాయని, చిన్న పిల్లల యూనిట్‌లోని 30 పడకలు, ఎస్ఎన్‌సీయూలోని 20 పడకలు, లేబర్ రూంలోని 10 పడకలు పూర్తిస్థాయిలో నిండిపోయాయని తెలపగా కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఉదయం, రాత్రి వేళల్లో ఎంతమంది వైద్యులు విధుల్లో ఉంటారని అడుగగా రాత్రి వేళల్లో ముగ్గురు వైద్యులు గైనకాలజిస్టు, పిల్లల వైద్యులు, అనస్థీస్ట్, ఉదయం వేళల్లో పది మంది వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు, తదితర విషయాలు పరిశీలించారు. కేంద్రంలో ప్రసవాల రిజిస్ట్రర్‌ను పరిశీలించిన కలెక్టర్ సక్రమంగా రిజిస్ట్రర్ అమలు చేయకపోవడంతో ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్రంలో ఓపీ విభాగంలో టోకెన్ సిస్టంను అమలు చేయాలని, ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కేంద్రం పూర్తిస్థాయిలో నిండిపోతునందున అదనపు పడకలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని రాజుగౌడ్‌ను జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్ ఆదేశించారు.

అక్రమ లే-ఔట్లను గుర్తించి తొలగించండి

- ఏ లే-ఔట్ కైనా డీటీసీపీ పర్మిషన్ తప్పనిసరి
- డీటీసీపీవో రమేశ్ బాబు


మాట్లాడుతున్న డీటీసీపీవో రమేశ్ బాబు

జోగిపేట:జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా ఏర్పాటుచేసిన లే-ఔట్లను గుర్తించి, వాటిని తొలగించాలని జిల్లా టౌన్, కంట్రీ ప్లానింగ్ అధికారి రమేశ్ బాబు అన్నారు. శుక్రవారం జోగిపేటలో నాలుగు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ఆయన, అందోలు ఈవోఆర్‌డీ శ్రీనివాస్ రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రమేశ్ బాబు ప్రసంగిస్తూ గ్రామపంచాయతీ మొదలుకొని, నగరపంచాయతీల వరకు ఎక్కడ లేఔట్ ఏర్పాటు చేయాలన్నా తప్పనిసరిగా డీటీపీవో అనుమతి తీసుకోవాల్సిందేనన్నారు. లేఔట్లకు అనుమతినిచ్చే అధికారం గ్రామపంచాతీలు, నగరపంచాయతీలకు లేదని ఆయన స్పష్టం చేశారు. 2.20 ఎకరాల లోపు స్థలంలో ఏర్పాటుచేయబోయే లే-ఔట్లకు మాత్రమే అనుమతినిచ్చే అధికారం డీటీసీపీవోకు ఉంటుందని, 2.20 నుంచి 5 ఎకరాల వరకు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్‌కు, ఉంటుందన్నారు. 5 ఎకరాలపైన ఏర్పాటు చేయబోయే లై-ఔట్లకు డీటీసీపీ (డైరెక్టర్ ఆఫ్ టౌన్, కంట్రీ ప్లానింగ్) అనుమతి తప్పనిసరి అన్నారు. ఇదిలా ఉండగా,ప్రతి గ్రామపంచాయతీ, నగరపంచాయతీలకు తమ గ్రామప/పట్టణ కంఠ పరిధిలో నిర్మించబోయే ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి, కేవలం జీ ప్లస్‌టూ (గ్రౌండ్ ఫ్లోర్‌తోపాటు రెండస్థుల భవనానికి) భవనాలకు మాత్రమే అనుమతినిచ్చేఅధికారం ఉంటుందన్నారు. అది దాటితే, తప్పనిసరిగా డీటీసీపీ అనుమతి పొందాలన్నారు. ఇందుకోసం పంచాయతీల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏనివాసేతరల భవనాలు, లేదా వివిధ వర్గాల, మతాలకు సంబంధించిన ప్రార్థనా మందిరాలు, ఆలయాల నిర్మాణానికి కూడా డీటీసీపీ అనుమతి తప్పనిసరి అన్నారు. గ్రామ పరిధిలో ఏర్పాటుచేయబోయే పెట్రోలు బంకులు, పవన విద్యుత్తు, సోలార్ ప్లాంట్లకు గానూ ఎకరాకు రూ. 25 వేల చొప్పున నాలా ఛార్జీలు గ్రామపంచాయతీలకు చెల్లించి అనుమతి పొందాలన్నారు. ఇక, 10 వేల చదరపు అడుగులపైబడి విస్తీర్ణంలో ఏర్పాటుచేయబోయే పరిశ్రమలకు ప్రతీ చదరపు అడుగుకు రూ. 3 చొప్పున గ్రామపంచాయితీలకు పర్యావరణ పరిరక్షణ రుసుం చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో అందోలు ఈవోఆర్‌డీ శ్రీనివాస్ రావు, అందోలు నియోజకవర్గానికి చెందిన అందోలు, పుల్కల్, రేగోడ్, శకరంపేట మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామీణ విద్యుద్ధీకరణ యోజన పథకం కింద

జిల్లాకు రూ.38 కోట్లు మంజూరు


ఎస్ఈ రవికుమార్

కల్హేర్ : దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ విద్యుద్ధీకరణ యోజన పథకం కింద సంగారెడ్డి జిల్లాకు రూ.38 కోట్లు మంజూరు అయ్యాయని సంగారెడ్డి జిల్లా ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపూర్(కె) గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకం కింద మంజూరైన నిధులతో నియోజకవర్గానికి ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్‌లు మంజూరు అయ్యాయని , ఆరు సబ్ స్టేషన్‌లు మంజూరు కాగా ఇందులో ఇప్పటికే రెండు సబ్ స్టేషన్‌ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సబ్ స్టేషన్‌ల ఏర్పాటు చే య ు డ ం జరుగుతుందని బీపీఎల్ కింద ఉన్న కుటుంబాలకు రూ.125 లకే విద్యుత్ కనెక్షన్‌లో భాగంగా ఇంటి వద్దకు స్తంభం ఏర్పాటు చేసి మీటరు, వైరు , ఒక బల్బు బిగించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు తమ సిబ్బందికి దరఖాస్తుతో పాటు ఒక ఫొటో , ఆధార్ కార్డు జిరాక్స్ అందించాలని ఎస్ఈ సూచించారు. బీపీఎల్ కింద జిల్లాలో 23,500 మంది అర్హులైన వారు ఉన్నారని వీరికి విద్యుత్ కనెక్షన్‌లు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే ఉమ్మడి మెదక్ జిల్లాను 24 గంటల ఉచిత కరెంటుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారని అయితే రైతులు బోరు మోటార్లు చెడి పోకుండా ఉండాలంటే పొదుపుగా విద్యుత్ వాడుకోవాలని 24 గంటలు నడిపిస్తే మోటార్లు చెడిపోతాయన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేశాక జిల్లాలో ఏడు మిలియన్‌లు (200 మెగావాట్స్) విద్యుత్ వినియోగం పెరిగిందని దీనికి సరిపోవు పవర్ ట్రాన్స్‌పార్మర్‌లు మన దగ్గర ఉన్నాయని ఎస్ఈ రవికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో జోగిపేట డీఈ శ్రీనివాస్ , ఏడీఈలు రాజు, మల్లేశ్, సత్యనారాయణగౌడ్, సుధాకర్‌రెడ్డి, ఏఈ విష్ణు పాల్గొన్నారు.

పూర్ణ సినిమాను వీక్షించిన విద్యార్థులు


పూర్ణ సినిమాను విద్యార్థులతో కలిసి వీక్షిస్తున్న డీఈవో విజయకుమారి

సంగారెడ్డి అర్బన్ : జిల్లాలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉదయం 8:30 నుంచి 10:30గంటల వరకు పూర్ణ సినిమాను చూపించారు. జిల్లాలోని ఎనిమిది థియేటర్లలో ఈ సినిమాను ప్రదర్శించారు. సంగారెడ్డిలోని నటరాజ్, రుక్మిణి, నారాయణఖేడ్‌లోని షెట్కార్‌సువర్ణ, శ్రీవెంకటేశ్వర, రామచంద్రాపురంలో సంగీత, సదాశివపేటలో జ్యోతి, జహీరాబాద్‌లో అనురాగ్, మోహన్ థియేటర్లలో విద్యార్థులు సినిమాను వీక్షించారు. జిల్లాలోని 17కేజీబీవీ పాఠశాలల్లో 3017మంది విద్యార్థులు పూర్ణ సినిమాను వీక్షించారు. సంగారెడ్డిలోని నటరాజ్ థియేటర్‌లో విద్యార్థులతో కలిసి డీఈవో విజయకుమారితోపాటు తహసీల్దార్ విజయ్‌కుమార్, నోడల్ ఆఫీసర్ లింబాజీ, సెక్టోరియల్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్, పుల్కల్ ఎంఈవో సంగప్ప, అందోల్ ఎంఈవో కృష్ణ, సంగారెడ్డి ఎంఈవో వెంకటనర్సింలు వీక్షించారు. జిల్లాలోని ఆయా కేంద్రాల్లో రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, ఎంఈవోలు, కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్స్, కేజీబీవీ సీఆర్టీలు, పీఈటీ, ఏఎన్ఎంలు హాజరయ్యారు. పూర్ణ సినిమా వీక్షిస్తూ పూర్ణ సాధించిన విజయానికి విద్యార్థులు కరతాల ధ్వనులతో అభినందించారు. సందేశాత్మకమైన సినిమాను వీక్షించే అవకాశం దక్కించిన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హెయిర్ స్టైల్, బ్యూటీషియన్ సెమినార్‌కు హాజరుకావాలి

- జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న


మాట్లాడుతున్న జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఆశన్న

సంగారెడ్డి అర్బన్ : జిల్లాలోని నాయిబ్రాహ్మణులందరూ ఈనెల 8న హైదరాబాద్ బేగంపేట ప్యాలెస్ యూఎస్ కన్సులెట్ వద్ద నిర్వహించే నూతన సాంకేతి పరిజ్ఞానంతో కూడిన హెయిర్ స్టైల్, బ్యూటిషియన్ సెమినార్‌కు హాజరుకావాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.ఆశన్న కోరారు. సంగారెడ్డిలోని బీసీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం జిల్లా నాయిబ్రాహ్మణ సహకార సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని నాయిబ్రాహ్మణులు 20మందిలో 15 మంది పురుషులు, 5మంది స్త్రీలు కలిగిన సభ్యులు హాజరై వాటిపై నిర్వహించే సెమినార్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో నాయిబ్రాహ్మణులు సురేశ్, ఆకాశవేణి, అనసూజ, రాజారాం, పాండు, మల్లేశం, కార్తీక్, వెంటయ్య పాల్గొన్నారు

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

- ఐసీడీఎస్ పీడీ మోతి

జోగిపేట:ప్రతీ బిడ్డకూ తల్లి పాలే శ్రేష్ఠమైన ఆహారమని జిల్లా శిశు సంక్షేమాధికారి మోతి అన్నారు. శుక్రవారం, మండలంలోని అక్సానిపల్లిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా ఆమె ప్రసంగిస్తూ అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలుపట్టడం వల్ల నవజాత శిశువులకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అయితే దురదృష్టవశాత్తూ బాలింతల్లో కేవలం 11 శాతం మాత్రమే తమ పిల్లలకుపాలు పడ్తున్నారని ఇది దురదృష్టకరమన్నారు.

సామూహిక సీమంతాలు

కాగా, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అక్సానిపల్లిలో శుక్రవారం సామూహిక సీమంతాలునిర్వహించారు. 60 మంది గర్భిణులకు జిల్లా ఐసీడీఎస్ పీడీ మోతి,సర్పంచ్ హరినారాయణ వర్మల ఆధ్వర్యంలో సామూహికంగా సీమంతాలు నిర్వహించి, వారికి సారె పంపిణీ చేశారు.ఈ ార్యక్రమంలో సర్పంచ్ హరినారాయణ వర్మ, సూపర్‌వైజర్లు అక్తర్ ఖాతూన్; జ్యోతి, శివకుమారి పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నాయ్


చాప్టా (కె) శేరి తండాలో ఎండుతున్న సోయాబీన్ పంట

15రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు

అధికమవుతున్న ఎండల తీవ్రత

వాడుముఖం పడుతున్న పంటలు

కన్నీటి పర్యంతమవుతున్న రైతులు

ఈసారీ కరువు తప్పదేమోనని ఆందోళన

(ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి)

జిల్లాలో రెండు సాగు నీటి ప్రాజెక్టులున్నా వాటి కింద ఆయకట్టు తక్కువ సంఖ్యలోనే ఉంది. సింగూరు ప్రాజెక్టు కింద 40 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, నల్లవాగు ప్రాజెక్టు కింద సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టే ఉన్నది. ఈ ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు మినహా మిగిలిన సుమారు నాలుగున్నర లక్షల ఎకరాల ఆయకట్టు వర్షాలు, బోరు బావులపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 5,19,718 ఎకరాలు. ఇప్పటి వరకు 4,13,393 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. జూన్‌లో సాధారణ వర్షం కంటే అధికంగా కురిసి 187.1 మి.మీగా నమోదయింది. దీంతో రైతుల్లో ఆశలు మొదలయ్యాయి. వర్షాలు బాగానే కురుస్తాయని ఆశించారు. సాధారణ సాగు విస్తీర్ణంకంటే అధికంగా పంటలను వేశారు. అయితే జూలైలో 175.4మి.మీ.లకు గాను 137.1 మి.మీ.గా వర్షమే కురిసింది. ఈ పరిస్థితుల్లో సరైన వర్షాలు లేవు. మరోవైపు ఎండలు మండిపోతున్నాయి. పంటలు చాలా వరకు దెబ్బ తిన్నాయి. దీనికి తోడు చెరువుల్లోకి ఎక్కడా నీరు చేరలేదు. బోరుబావుల్లోనూ నీరు అడుగంటుతోంది. ప్రధానంగా ఎర్రనేలల్లో వేసిన మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వాడుముఖం పట్టాయి. జిల్లాలో మొక్కజొన్న 32,356 ఎకరాల్లో సోయాబీన్ 31,225 ఎకరాల్లో పత్తి 1,98,477 ఎకరాల్లో సాగయింది. ఈ పంటల్లో అధిక విస్తీర్ణం దెబ్బ తినే పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే చెరువుల కింద వేసిన వరినారు కూడా ఎండిపోయే స్థితి దాపురించింది. వరి పంట సాధారణ సాగు విస్తీర్ణం 40,763 ఎకరాలుండగా, 40,610 ఎకరాల్లో వరినాట్లు వేశారు. సుమారు 10వేల ఎకరాల్లో ఈ పంట దెబ్బ తిన్నట్టు సమాచారం. ఈ నెలలోనైనా వర్షాలు ఆశించిన స్థాయిలో కురిస్తేనే తప్ప ప్రయోజనం ఉండదని, మళ్లీ కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉంటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొలుతాగే దశలోనే పెసర వాడుముఖం

ఏపుగా పెరిగిన పెసర పంట ప్రస్తుతం కాత దశలో ఉంది. ఇరవై రోజులుగా వర్షం లేకపోవడంతో ఎండిపో తున్నది. ఖరీఫ్ సాగు కోసం వేలాది రూపాయలను ఖర్చు చేశాను. కానీ వర్షాభావంతో నయాపైస చేతికొచ్చే పరిస్థితి లేదు. పరిస్థితులు ఇలాగే ఉంటే ముమ్ముందు వ్యవసాయం అంటేనే భయపడే పరిస్థితి ఏర్పడేటట్టున్నది. జ

\- గంగారెడ్డి, రైతు, కంగ్టి


కంగ్టిలో పెసర పంట ఎండుతున్న దృశ్యం

ఖేడ్ రైతుల్లో ఆందోళన

- **పంటలు ఎదుగుతున్న దశలో వానలు కరువు**
- **డివిజన్‌లో అధికశాతం వర్షాధార పంటలే**
- **మరో రెండ్రోజుల్లో వర్షాలు కురియకపోతే భారీ నష్టం**

నారాయణఖేడ్: మొక్కలు ఎదుగుతున్న దశలో వర్షాలు కనుమరుగవడంతో ఖేడ్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురియడంతో వారు ఆనందపడినా, విత్తనం వేసిన తరవాత వరుణుడు ముఖం చాటేశాడు. మరోవైపు ఎండలు ఎండాకాలాన్ని తలపించేలా మండుతున్నాయి. దీంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పంటలను ఎలా రక్షించుకోవాలో అంతుపట్టడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో సాగు నీటి వనరులు అంతంత మాత్రమే. అధికశాతం రైతులు వర్షాధార పంటలనే సాగు చేస్తున్నారు. గతేడాది ప్రభుత్వ సూచనతో రైతులు అధికంగా పెసర, కంది, మినుము పంటలను సాగు చేశారు. అయితే వాటికి ధరలు రాక ఇబ్బంది పడ్డారు. అందుకే ఈసారి వాణిజ్య పంటలు పత్తి, సోయాబీన్ అధికంగా సాగు చేశారు. డివిజన్‌లో వరి 2,088 హెక్టార్లలో సాగవగా, జొన్న 1,996 హెక్టార్లలో సాగయింది. మొక్కజొన్నను 3,952హెక్టార్లలో, పెసర్లను 7,770, మినుమును 4,709, కంది 7,398 హెక్టార్లలో, సోయా 5,901, పత్తి 13,856, చెరకు 1,258 హెక్టార్లలో సాగయింది. జూన్‌లో సాధారణ వర్షం కంటే అధికంగా కురిసింది. జూలైలో సాధారణ వర్షపాతం 90 మి.మీ, కాగా 10 రోజులుగా వర్షం జాడనే లేదు. ఆరు మండలాల్లో సాగయిన ప్రధాన పంటల్లో 20శాతం వాడుముఖం పట్టాయి. వర్షాలు లేకపోవడంతో నారాయణఖేడ్ మండలం చాప్టా(కె), వెంకటాపూర్, ర్యాలమడుగు, బంట్రాన్‌పల్లి, అనంత్‌సాగర్ పంటలు ఎండుతున్నాయి. ఇప్పటి వరకు పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. ఏదేమైనా మరో రెండ్రోజుల్లో వర్షాలు కురియకుంటే ఖరీఫ్ పంటలకు భారీగా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హత్నూరలో...

హత్నూర: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురియక రైతన్న ఆందోళనకు గురవుతున్నాడు. కొండంత ఆశతో రైతులు వరినాట్లు వేశారు. అప్పటినుంచి వరుణుడు ముఖం చాటేయడంతో నారుమడ్లకు నీరు అందక ఎండుముఖం పట్టాయి. అప్పులు చేసి వేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుంటే చేసేదేమి లేక రైతు కన్నీటి పర్యంతమవుతున్నాడు. మండలంలో వరి 2,800 ఎకరాలు, పత్తి 6,400 ఎకరాలు, మొక్కజొన్న 650 ఎకరాలు, కంది 300 ఎకరాలు, పెసర 300 ఎకరాలు, మినుము 300 ఎకరాల్లో సాగుచేస్తున్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు.


గుండ్లమాచునూర్ శివారులో ఎండుతున్న వరి నారు

జహీరాబాద్ డివిజన్‌లో కరువు?

- **80 వేల ఎకరాల్లో సాగు**
- **వాడుతున్న పంటలు**
- **మరో వారం ఇదే పరిస్థితి ఉంటే రైతులకు కన్నీరే**

జహీరాబాద్: జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లో వర్షాభావ పరిస్థితులు రైతాంగం తీవ్ర ఆందోళనకు చేస్తున్నాయి. తొలకరిలో ఆశలు రేకెత్తించిన వరుణుడు ముఖం చాటేయడంతో అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. ఈ ప్రాంతంలో అధికశాతం రైతుల పొలాలు గరుకు నేలలు, ఇసుకరాళ్లతో కూడినవే ఉంటాయి. విత్తనాలు వేసినప్పటి నుంచి కొద్ది, గొప్పో వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ పంటలు దక్కుతాయి. అయితే సీజన్ ప్రారంభమయిన నాటి నుంచి ఇప్పటివరకు పంటలకు సరిపడా వర్షాలు కురియలేదు. పొలాల్లో వేసిన ఆయా రకాల పంటలు నీటి చుక్క కోసం ఎదురుచూస్తున్నాయి. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో కలిపి 80వేల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగయ్యాయి. ఇందులో సుమారు 19వేల ఎకరాల్లో చెరకు, 3వేల ఎకరాల్లో పత్తి, 13వేల ఎకరాల్లో కంది, 13వేల ఎకరాల్లో పెసర, 10వేల ఎకరాల్లో మొక్కజొన్న, 9వేల ఎకరాల్లో మినుము, 9వేల ఎకరాల్లో సోయాతో పాటు ఇతరత్రా వాణిజ్య పంటలను రైతులు సాగుచేసారు. ఝరాసంగం మండలంలో 5,800ఎకరాల్లో పత్తి, 605 ఎకరాల్లో కంది, 635 ఎకరాల్లో సోయా, 203 ఎకరాల్లో మినుము, 450



ఎకరాల్లో పెసర, 630 ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేస్తున్నారు. రాయికోడ్ మండలంలో 35,100 ఎకరాల్లో పత్తి, 600 ఎకరాల్లో సోయ, 1,600 ఎకరాల్లో పెసర, 1,500 ఎకరాల్లో మినుము, 2,000 ఎకరాల్లో చెరకు, 900ఎకరాల్లో కంది, 300ఎకరాల్లో జొన్నలు సాగుచేస్తున్నారు. న్యాల్‌కల్, కోహీర్ మండలాల్లో అధిక శాతం పత్తి, పెసర, మినుము, సోయాతో పాటు చెరకు, మొక్కజొన్న పంటలను సాగుచేస్తున్నారు.

జూన్‌లో జహీరాబాద్ మండలంలో 144మి.మీ. వర్షపాతానికి గానూ 244 మి.మీ. కురిసింది. రాయికోడ్ మండలంలో 168మి.మీ కురవాల్సి ఉండగా 149మి.మీ కురిసింది. కోహీర్ మండలంలో 118 మి.మీ వర్షపాతానికి గాను 136మి.మీ వర్షం కురిసింది. ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. జూలైలో జహీరాబాద్ మండలంలో 212మి.మీకు గాను 150మి.మీ నమోదయింది. కోహీర్ మండలంలో 183మి.మీ వర్షపాతానికి గాను 131 మి.మీ, రాయికోడ్ మండలంలో 205మి.మీ వర్షపాతానికి గాను 93.4మి.మీ వర్షం కురిసింది. ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లో కూడా తక్కువ వర్షపాతమే నమోదైంది. వారాల తరబడిగా వానల జాడలేకపోవడంతో పంటలు వాడిపోతున్నాయి. ఇదే పరిస్థితులు మరో వారం కొనసాగితే వేసిన పంటలు చేతికందని పరిస్థితి నెలకొనే అవకాశముంది. వరణుడి కరుణకోసం గ్రామాల్లో గ్రామదేవతలకు బోనాలతో పాటు, గంప జాతరలు, కప్పల పెళ్లిళ్లు, శివాలయాల్లో జలాభిషేకాలు నిర్వహిస్తున్నారు.

పూత దశలో పెసర వాడుముఖం



సీజన్ ప్రారంభంలో వర్షాలు బాగా కురిశాయి. ఆశతో నాలుగెకరాల్లో పెసర పంటను సాగు చేశాను. ఇప్పుడు పూత దశలో ఉంది. ఈ సమయంలో వానలు కురియకపోతే కష్టమే. మండుతున్న ఎండలకు పూత రాలిపోతుంది. ఇక పంట దిగుబడి ఎలా వస్తుంది. మళ్లీ అప్పుల బాధలు తప్పేలా లేవు. ఇలా అయితే వ్యవసాయం చేయడం కష్టమే.

\- సుధామ, రైతు, ర్యాలమడుగు


మొక్కజొన్న పంట ఎండిపోతున్నది



మూడెకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశాను. 15 రోజుల నుంచి వర్షాలు లేకపోవడంతో పంటలు వాడుముఖం పట్టాయి. కళ్ల ముందే ఎండుతున్నా ఏమీ చేయలేని పరిస్థితి. అప్పులు చేసి, పంటలు సాగు చేసినా. కనీసం పెట్టుబడి డబ్బు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోతుందేమో. ఈ సారీ కష్టాలు తప్పేటట్టు లేవు.

\- మాణిక్యం, రైతు, బంట్రాన్‌పల్లి

పంటలు చేతికొచ్చే అవకాశం లేదు



వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే అవకాశం కనిపించడం లేదు. వర్షాలు లేక 25 రోజులు గడుస్తుంది. ఇప్పటివరకు సరైన వర్షాలు లేకపోవడంతో వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయి. వర్షాలు కురిసినా, వాడిన పంటలు తిరిగి చేతికి వస్తాయో లేదో తెలియని పరిస్థితి నెలకొన్నది.

\- మాణెప్ప, రైతు, కొత్తూర్

సినిమాలు

పటాన్‌చెరు	
ఎస్ఎస్‌వీ	ఫిదా
రుక్మిణి	గౌతమ్‌నంద
రామచంద్రాపురం	
సంగీత	ఫిదా
జ్యోతి	ఫిదా
సదాశివపేట	
జ్యోతి	ఫిదా
మహేశ్వరి	గౌతమ్‌నంద
బొల్లారం	
జ్యోతి	నక్షత్రం
సంగారెడ్డి	
నటరాజ్	గౌతమ్‌నంద
రుక్మిణి	ఫిదా
సితార	నక్షత్రం
జోగిపేట	
శ్రీవెంకటేశ్వర	ఫిదా


ఆలయంలో నేతలతో సునీతారెడ్డి

ఆదినారాయణస్వామి సేవలో సునీతారెడ్డి

జిన్నారం: మండలంలోని కొడకంచి ఆదినారాయణస్వామి ఆలయంలో మాజీ మంత్రి సునీతారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పూజలు నిర్వహించారు. శుక్రవారం కొడకంచిలో ఎంపీటీసీ కృష్ణ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన సునీతారెడ్డి, జడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ప్రభాకర్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కాటా శ్రీనివాస్‌గౌడ్ స్థానిక ఆదినారాయణస్వామి ఆలయాన్ని సందర్శించారు. మాజీ ఎంపీపీ నిర్మల, కార్పొరేటర్ శంకర్‌యాదవ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, వీరారెడ్డి, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాములునాయక్, గోవింద్‌రెడ్డి, జయశంకర్‌గౌడ్, కార్యకర్తలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

'వర్గీకరణ సాధించే వరకు పోరాటం'

హత్నూర: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు తమ పోరాటం ఆపేది లేదని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల నర్సింలుమాదిగ అన్నారు. వర్గీకరణ కోసం హత్నూర తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మాదిగలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నారు.

బొంతపల్లిలో ఘనంగా బోనాల పండుగ

గుమ్మడిదల: బొంతపల్లిలో పోచమ్మ బోనాల పండుగను దళితులు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఘనంగా ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఉత్సవాలకు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గిద్దేరాజు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు సురభినాగేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గటాటి భద్రప్ప, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు గౌరీశంకర్, ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ శ్రీనువాస్‌రెడ్డి పోచమ్మ ఆలయానికి వచ్చి పూజలు చేశారు.

కొనసాగుతున్న టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు

పుల్‌కల్: విద్యార్థి విభాగం మండఆధ్యక్షుడు సతీష్ అధ్వర్యంలో అన్ని కళాశాలల్లో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నది. శుక్రవారం మండలంలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సభ్యత్వ నమోదు చేశారు. విద్యార్థులకు టీఆర్ఎస్వీ సభ్యత్వాన్ని అందజేసి సభ్యులుగా చేర్చుకున్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ రాజేందర్‌నాయక్, మండల యువత అధ్యక్షుడు కలాలి కిషన్‌గౌడ్, యువత ఉపాధ్యక్షుడు నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

'తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం'

వట్‌పల్లి: తల్లిపాల వారోత్సవాలు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యత గురించి అంగన్‌వాడీ టీచర్లు గ్రామ నాయకులు తల్లులకు వివరించారు. పిల్లలకు 6 నెలలపాటు తప్పకుండా తల్లిపాలను పట్టించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ జానయ్య, అంగన్‌వాడీ సిబ్బంది భూమమ్మ, సువంద, జయమ్మ, ఏఎన్ఎం మంగమ్మ పాల్గొన్నారు.

'స్టోన్ క్రషర్ పేలుళ్లపై చర్యలు తీసుకోవాలి'

జిన్నారం: ఔటర్ రింగు రోడ్డుకు సమీపంలోని స్టోన్ క్రషర్లతో శబ్ధ, వాయు కాలుష్యం జరుగుతోందని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు హన్మంతరెడ్డి తెలిపారు. శుక్రవారం బొల్లారంలో ఆయన మాట్లాడుతూ ఖాజీపల్లి శివారులో ఉన్న పలు స్టోన్ క్రషర్లు నిబంధనలకు విరుద్ధంగా భారీ పేలుళ్లతో జనవాసాలకు ప్రమాదం కల్గిస్తున్నాయన్నారు. పేలుళ్ల విషయంలో అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

'కాంగ్రెస్‌కు పూర్వ వైభవం'

రామచంద్రాపురం: పటాన్‌చెరు నియోజక వర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం సంతరించుకుంటుందని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో కేఎస్‌జీ యువజన కార్యాలయాన్ని శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌కు చెందిన వంద మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం సమావేశంలో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతుందని గుర్తించిన కేసీఆర్ కాంగ్రెస్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.

సమీకృత మార్కెట్‌తో ఉపాధి మెరుగు

• ఎమ్మెల్యే గూడెంమహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: పటాన్‌చెరులో ఏర్పాటు చేస్తున్న సమీకృత మార్కెట్‌యార్డ్‌తో ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు మార్కెట్‌యార్డ్ కార్యాలయంలో 20మంది కూరగాయల వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి వ్యవసాయ ఉత్పత్తులు ఇక్కడికి వస్తాయన్నారు. అందుకు తగిన విధంగా ఆధునిక వసతులతో మార్కెట్‌యార్డ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పనగేష్‌యాదవ్, వైస్‌చైర్మన్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ సెక్రెటరి దామోదర్, డైరెక్టర్ వంగరి అశోక్, నాయకులు విజయ్‌కుమార్, నవీన్‌రెడ్డి, కంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలకు సమన్యాయం

పటాన్‌చెరు రూరల్: ప్రభుత్వం అన్ని మతాలకు సమన్యాయం చేస్తూ క్రిస్మస్, రంజాన్, బోనాలు పర్విదినాలకు నిధులు మంజూరు చేయడం హర్షించతగ్గ విషయమని మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం రామేశ్వరంబండలో చర్చిని ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ సంపాదనకు పాకులాడుతున్నారని మనం సంపాదించింది మన వెంట రాదని, మనం చేసిన మంచి కార్యక్రమాలే చిరస్థాయిగా ఉంటాయన్నారు. ఎంపీటీసీ అంతిరెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులకు ఎటువంటి సహకారం కావల్సినా తాను ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు.


ట్రేడ్‌లైసెన్స్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

వేలిముద్రతో రేషన్ సరుకులు పంపిణి

రామచంద్రాపురం: చౌకధర దుకాణాల్లో ఇకమీదట ఈ-పాస్ ద్వారా పేదలకు రేషన్ సరుకులు జారీ చేస్తామని రామచంద్రాపురం తహసీల్దార్ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ-పాస్‌తో రేషన్ పంపిణీలో పారదర్శకత పెరుగుతుందన్నారు. మండలంలోని 38 మంది రేషన్ షాపుల డీలర్లకు సోమవారం ఈ-పాస్, లేటెస్ట్ వేయింగ్ మిషన్లు (ఆధునిక తూకం యంత్రాలు)ను పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ విష్ణుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇక మీదట రేషన్ పంపిణీలో అవకతవకలకు ఎలాంటి ఆస్కారం ఉండదన్నారు. అర్హులైన పేదలు వేలి ముద్రను ఈ-పాస్‌పై వేస్తేనే డీలర్ రేషన్‌ను అందిస్తాడని తెలిపారు. లబ్ధిదారుడి కుటుంబంలోని సభ్యులు ఈ పాస్ కోసం తమ వేలి ముద్రలను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కుటుంబంలోని ఏ ఒక్కరు రేషన్‌కోసం వచ్చినా వేలిముద్ర సహాయంతో రేషన్ పొందవచ్చని తహసీల్దార్ స్పష్టం చేశారు.


వేయింగ్ మిషన్‌ను అందిస్తున్న తహసీల్దార్

తోపుడు బండ్లను తొలగించిన పోలీసులు

• తోపుడు బండ్లకు వ్యతిరేకంగా బంద్ పాటించిన వ్యాపారులు

జోగిపేట: జోగిపేటలోని ప్రధాన రహదారిపై చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లను శుక్రవారం పోలీసులు తొలగించి, వాటిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొన్ని రోజులుగా రహదారిపై కూరగాయల వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు తమ వ్యాపారాలను కొనసాగిస్తుంటే, వాటిని తొలగించాలని పెద్ద వ్యాపారులు నగరపంచాయతీకి ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈనేపథ్యంలో పక్షం రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది తోపుడు బండ్లను తొలగించిన సంగతి కూడా విదితమే. ఈక్రమంలో శుక్రవారం తోపుడు బండ్ల వ్యాపారులు, మళ్లీ ప్రధాన రహదారిలో తమ వ్యాపారాలు ప్రారంభించారు. దీంతో ఆ రహదారిలో ఉన్న పెద్ద వ్యాపారులు తమ దుకాణాలు మూసి వేసి బంద్ పాటించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ వెంకటయ్య, ఆధ్వర్యంలో జోగిపేట, పుల్కల్, వట్‌పల్లి ఎస్ఐలు పరమేశ్వర్‌గౌడ్, సత్యానారాయణ, గణేశ్ జోగిపేట పోలీసులుతో కలిసి తోపుడు బండ్లనన్నింటినీ తొలగించి, స్టేషన్‌కు తరలించారు. కాగా, ఈ విషయమై తోపుడు బండ్ల వ్యాపారులు, పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.


తోపుడు బండ్లను తొలగిస్తున్న పోలీసులు

అంగరంగ వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

పటాన్‌చెరు రూరల్: మండల పరిధిలో మహిళలంతా శ్రావణ శుక్రవారం సందంర్భంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో ఆయాలన్ని భక్తులతో కళకళలాడాయి.

జిన్నారంలో

జిన్నారం: మండల వ్యాప్తంగా వరలక్ష్మీ పూజా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం జిన్నారం సహా ఇతర అన్ని గ్రామాల్లో మహిళలు వరలక్షీదేవి వ్రతం చేశారు.

హత్నూరలో

హత్నూర: ఆయా గ్రామాల్లో ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. మాధుర దత్తాచల క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది.


వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

జోగిపేటలో

జోగిపేట: జోగిపేట పట్టణంలోని మహిళలు వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. స్థానిక సత్యసాయి ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు.

'2013 భూ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి'

రామచంద్రాపురం: కొల్లూరు గ్రామ రైతులకు 2013 భూచట్టం ప్రకారం మార్కెట్ ధరకు మూడింతల నష్టపరిహారాన్ని చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లూరు గ్రామంలోని సర్వే నెంబరు 203లో రైతులు ప్రభుత్వానికి అప్పగించిన భూములను సీఐటీయూ నాయకుల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో లక్షలాది ఎకరాల భూములు సేకరిస్తూ రైతులు ఆశించిన నష్ట పరిహారాన్ని చెల్లించడం లేదన్నారు.

పంచాయతీ కోసం వినతి

జిన్నారం: వావిలాల పరిధిలోని లక్ష్మీపతిగూడెం గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని నాయకులు నర్సింలు, శ్రీనివాస్ శుక్రవారం తహసీల్దార్ శివకుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎంపీ డీవో కార్యాలయంలోనూ వినతిపత్రం అందజేశారు.

మహిళలకు మొక్కల పంపిణి

హత్నూర: నస్తీపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. స్థానిక గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘం కార్యదర్శి మన్నె రత్న, వీవోఏ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం ఇసుకతో రోడ్డు పనులు

హత్నూర: మండల పరిధిలోని బోర్పట్ల గ్రామంలో సీసీ రోడ్డును నాసిరకం ఇసుకతో వేస్తున్నారని ఆ గ్రామస్థులు కొందరు ఆరోపించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

కలెక్టరేట్‌కు తరలివెళ్లిన కార్మికులు

హత్నూర: మండలంలోని నస్తీపూర్ గ్రామ శివారుల్లోని లోటస్ చాక్లెట్ కంపెనీకి చెందిన కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అనేక ఏళ్లుగా పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్నా కనీస వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, అందుకే తమ సమస్యలు కలెక్టర్‌కు విన్నవించేందుకు సంగారెడ్డికి తరలివెళ్తున్నామని వారు విలేకరులతో తెలిపారు.

చెత్త డంప్‌యార్డుగా శాంతినగర్

- చెత్తాచెదారంతో పేరుకుపోయిన కాలనీ
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

సంగారెడ్డి రూరల్: శాంతినగర్ కంపుకొడుతున్నదని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా అధికారులందరూ అందుబాటులో ఉండే సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ వాసులు చెత్త చెదారాన్ని మీ సేవ ఆవరణలో వేస్తుండడం వల్ల చెత్త డంప్ యార్డుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు, క్రిమికీటకాలు వృద్ధి చెంది ఇళ్లలోకి వస్తున్నాయని, వర్షం వచ్చినప్పుడు చెత్త వర్షపు నీటికి కొట్టుకొచ్చి ఇళ్ల ఎదుట చేరుతున్నదని వారు అంటున్నారు. ఇంటి ఎదుట కొంత సేపు సేద తీరాలన్నా వీలులేకుండా పోయింది. సాయంత్రం అయిందంటే చాలు ఇంటి తలుపులు, కిటికీలు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఇక్కడి నుంచే పలు పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు ముక్కులు మూసుకుని వెలుతున్నారని స్థానికులు తెలిపారు. ఇక్కడి నుంచి చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నారని, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు అంటున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ నుంచి చెత్త చెదారాన్ని తొలగించి తమ ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.



శాంతినగర్‌లో పేరుకుపోయిన చెత్త

భరించలేక పోతున్నాం



చెత్త చెదారం పేరుకుపోవడంతో దుర్వాసన చాలా తీవ్రంగా వస్తున్నది. మా పిల్లలను స్కూల్ నుంచి తీసుకెళ్లేందుకు ఇక్కడ నుంచే వెళ్తుంటాము. మున్సిపల్ అధికారులు చెత్తను తొలగించి రోగాల బారిన పడకుండా కాపాడాలి.

- వినోద, శాంతినగర్



పంక్చర్‌ను వేస్తున్న గౌస్

మొబైల్ 'పంక్చర్ వ్యాన్'తో ఉపాధి

ఆంధ్రజ్యోతి, సంగారెడ్డి: హైదరాబాద్-ముంబై 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సదాశివపేట మండలం పెద్దాపూర్‌లో రహదారి పక్కన ఉన్న పెద్దాపూర్ గ్రామానికి చెందిన ఎండీ గౌస్ షాపును కూల్చేశారు. దాంతో ఉపాధి కోల్పోవాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో అధైర్యపడకుండా, రూ. 70 వేలు అప్పుచేసి, ఒక పాత వ్యాన్ కొనుగోలు చేశాడు. ఆ వ్యాన్‌లో టైర్లను పంక్చర్ చేయడానికి, గాలి నింపడానికి అవసరమైన పరికరాలను అమర్చారు. ఆ వ్యాన్‌ను తన షాపు కూల్చేసిన పెద్దాపూర్ ప్రాంతంలో నిర్మాణమవుతున్న ఫ్లైఓవర్‌కు ఇరువైపులా తిప్పుతూ, ప్రయాణికులకు అందుబాటులో ఉంటున్నారు. జాతీయ రహదారిపై పంక్చరయిన టైర్లను అక్కడికక్కడే బాగు చేసి గాలి నింపి, ప్రయాణికుల ఇబ్బందులను దూరంచేస్తున్నారు. ఈ పనితో రోజుకు సుమారు మూడు నుంచి నాలుగు వందల రూపాయలు పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.

సదాశివపేటలో రిలేదీక్షలు

సదాశివపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించడానికి ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సదాశివపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పిలుపు మేరకు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్, ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు అనంతయ్య, ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు తుల్లయ్య, కార్యదర్శి చుక్కల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వీట్ హౌజ్‌ను ప్రారంభించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్: మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో బాలాజీ హరిఓం స్వీట్ హౌజ్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణ యజమాని ఓం ప్రకాశ్, సహచరులు బవర్‌లాల్‌జీ, హరి, చందు, కిషోర్, సునీల్ జగ్గారెడ్డిని సన్మానించారు.

'వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయాలి'

సంగారెడ్డి అర్బన్: వీఆర్‌ఏలను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని కేకే.భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వీఆర్‌ఏలకు 010పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

'గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేసే నిర్ణయం ఉపసంహరించుకోవాలి'

సంగారెడ్డి అర్బన్: కేంద్ర ప్రభుత్వం ఎల్‌పీజీ గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జలాలొద్దీన్ డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తుందన్నారు.

కందిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

కంది: వామపక్ష నాయకులపై సీఎం కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని విమర్శిస్తూ శుక్రవారం మండల కేంద్రంలో టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, అశోక్, శివరాజ్, పాండు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్ యువకులు బీజేపీలో చేరిక

సంగారెడ్డి అర్బన్: బీజేపీలో శుక్రవారం ప్రశాంత్ నగర్‌కు చెందిన యువకులు చేరారు. జిల్లా అధ్యక్షుడు కాసాల బుచ్చిరెడ్డి, పట్టణాధ్యక్షుడు నాగరాజు యువకులకు కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి, నాగరాజు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు యువత పెద్దఎత్తున ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. 2019లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో చంద్రశేఖర్, రామచంద్రాచారి, దీక్షిత్, పండరి, సిద్ధు, శ్రావణ్‌కుమార్, సురేశ్, సాయి, నవీన్ తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు దోమల విజయ్‌కుమార్, శివంగుల నాగరాజు, చంద్రశేఖర్‌రావు, ఎల్లన్న, మల్లేశం, రవి, సందీప్ పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నేతలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న పట్నం విజయలక్ష్మి

సదాశివపేట రూరల్: సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని స్థానిక కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతం భక్తి శ్రద్ధతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పట్నం విజయలక్ష్మి హాజరై మాట్లాడారు. వ్రతం ప్రాధాన్యాన్ని వివరించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలుగా సరస్వతి పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అనురాధ, స్వరూప, పాఠశాల కార్యదర్శి భగవాన్, సభ్యులు తాటికొండ వైద్యనాథ్, సంజయ్, రాములు, అంబ్రాది రాచప్ప, బోడపల్లి శంకరప్ప, మాణిక్‌రెడ్డి, రాచన్నస్వామి, బలరాం, కూర నాగభూషణం, తమ్మళి సుధాకర్, ప్రధానాచార్యులు, ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

'వృక్ష సంపదను భావి తరాలకు అందిద్దాం'

కంది: వృక్ష సంపదను బావి తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యాయాదవ్ తెలిపారు. కందిలో జేఏసీ మండల కన్వీనర్ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం హరితహారం నిర్వహించారు. ఇందులో భాగంగా యువకులు 50 మొక్కలు నాటి వాటి పరిరక్షణ నిమిత్తం దత్తత తీసుకున్నారు. అనంతరం బీరయ్యాయాదవ్ మాట్లాడుతూ ప్రాణవాయువును అందించే మొక్కలను అధికంగా పెంచాలన్నారు. కార్యక్రమంలో నీలదండ్రు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణబాబు, నరేశ్, భాను ప్రదీప్, చిమ్మ, మల్లేశం, దానయ్య, తదితరులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న జేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్య యాదవ్



తేర్పోల్‌లో పల్లకీ సేవ

కొండాపూర్: తేర్పోల్ గ్రామంలో గురువారం రాత్రి వేంకటేశ్వర స్వామి పల్లకీ సేవ ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి అభిషేకం, హోమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని పల్లకిలో గ్రామ వీధుల గుండా ఊరేగించారు. పల్లకీ సేవలో మహిళలు చురుగ్గా పాల్గొన్నారు.

జీఎస్టీ వల్ల ధరలు పెంచుతున్నాం

- ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్



పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటో, వీడియోగ్రాఫర్లు

సంగారెడ్డి అర్బన్: జీఎస్టీ వల్ల ధరలు పెంచుతున్నామని ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తెలిపారు. జీఎస్టీ కారణంగా సంగారెడ్డిలో శుక్రవారం ఫొటో స్టూడియో, ల్యాబ్‌ల బంద్ కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి ఐబీ నుంచి పాత బస్టాండ్, నాల్సాబ్‌గడ్డ, శాంతినగర్, చౌరస్తా మీదుగా బైపాస్ రోడ్డులోని నాల్గో తరగతి భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జగన్ మాట్లాడుతూ జీఎస్టీ కారణంగా ముడి సరకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఫొటో, వీడియో ధరలను పెంచుతున్నామని దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. 19న ఫొటోగ్రాఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నమని తెలిపారు. సమావేశంలో ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ప్రభాకర్, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్, రవి, గోపాల్, రాజేందర్, హర్ష, జనార్ధన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలి'

సంగారెడ్డి అర్బన్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ వర్తింపజేయాలని కోరుతూ శుక్రవారం డీఆర్‌డీవో వెంకటేశ్వర్లుకు సెర్ప్ ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కవిత, శోభన్ మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులకు రూ.18500 కనీస వేతనం చెల్లించాలని, ఆరోగ్య భద్రత, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించని యెడల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు మంజుల, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శనిశక్తిధామంలో త్రయోదశి పూజలు

సంగారెడ్డి రూరల్: శనిత్రయోదశి సందర్భంగా శనివారం కంది మండలం ఎర్దనూర్ శివారులోని శని శక్తిధామంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ వ్యవస్థాపక పీఠాధిపతి ఠాగూర్ సూర్యప్రతాప్ సింగ్ తెలిపారు. ఇందులో భాగంగా శనిభగవానుడికి నువ్వుల నూనెతో తైలాభిషేకం చేసి భక్తులు తమ దోషాలను తొలగించుకోవాలన్నారు.

నారాయణఖేడ్ సినిమాలు

షెట్కార్ సువర్ణ	ఫిదా
వెంకటేశ్వర	గౌతంనంద
పెద్దశంకరంపేట	
లక్ష్మి	బాహుబలి-2

‘రాసోల్’కు బస్సు ప్రారంభం



రాసోల్‌లో ఆర్టీసీ బస్సుకు పూజలు చేస్తున్న గ్రామస్థులు

కంగ్టి: మండల పరిధిలోని రాసోల్ గ్రామానికి ఎట్టకేలకు ఆర్టీసీ బస్సు ప్రారంభమైంది. గ్రామం ఏర్పాటైనప్పటి నుంచి రాసోల్ బస్సు సౌకర్యానికి నోచుకోలేదు. ఇటీవల గ్రామస్థులు ఖేడ్ డిపోమేనేజర్‌కు విన్నవించడంతో నారాయణఖేడ్ నుంచి నల్లవాగు మీదుగా రాసోల్‌కు శుక్రవారం బస్సు ప్రారంభమైంది. గ్రామంలోకి బస్సు రాగానే గ్రామస్థులు బస్సుకు ప్రత్యేక పూజలు చేసి డ్రైవర్, కండక్టర్లను సన్మానించారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు సాయంత్రం 5 గంటలకు గ్రామానికి బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నాయీబ్రాహ్మణుల సభను జయప్రదం చేయండి

• ఫెడరేషన్ జిల్లా ప్రతినిధి

నారాయణఖేడ్: తెలంగాణ నాయీబ్రాహ్మణుల డివిజన్ స్థాయి ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని నాయిబ్రాహ్మణ ఫెడరేషన్ జిల్లా ప్రతినిధి పుండరీకం శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నారాయణఖేడ్‌లో మొదటి సారిగా ఈనెల 5న సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో మహాసభను నిర్వహించనున్నామన్నారు. ఈ సభలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. రాష్ట్ర నాయకులు ఆకాశ వేణి, జిల్లా నాయకులు సాయినాథ్‌తో పాటు పలువురు పాల్గొంటారన్నారు. డివిజన్ పరిధిలోని నాయీబ్రాహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

‘నేటి నాయీబ్రాహ్మణుల సమావేశానికి ఖేడ్ సంఘానికి సంబంధం లేదు’

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో శనివారం 5న నిర్వహించనున్న నాయీబ్రాహ్మణుల సమావేశానికి నారాయణఖేడ్ నాయీబ్రాహ్మణ సంఘంకు ఎలాంటి సంబంధం లేదని స్థానిక సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, నరేందర్‌లు నాయకులు పాండు, మారుతి, నాగయ్య, రాములు, సంగమేశ్వర్, సత్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 35 సంవత్సరాలుగా నారాయణఖేడ్‌లో తమ సంఘం కొనసాగుతుందని అయినప్పటికీ తమతో సంబంధం లేకుండా సమావేశాలను ఏర్పాటు చేయడం సరికాదన్నారు. అందువల్ల ఈ సమావేశంతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు.

కొనసాగిన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు ఉద్యోగుల సమ్మె

నారాయణఖేడ్: తమకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతు ట్రాన్స్‌పార్మర్ల మరమ్మతు ఉద్యోగులు శుక్రవారం కూడా సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు రాజు, గోపాల్‌లు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి ట్రాన్స్‌పార్మర్ మరమ్మతు కేంద్రాల్లో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నామన్నారు. అయినప్పటికీ తమకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల కాంట్రాక్టు ఒప్పంద కార్మికులకు రెగ్యులరైజ్ చేసిందని, వారి మాదిరిగానే తమకు కూడా రెగ్యూలరైజ్ చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్మికులు విఠల్, వెంకట్, ప్రవీణ్, దేవిసింగ్, రామక్రిష్ణ ఉన్నారు.

‘ఎస్సీ వర్గీకరణ మాట మరిచిన ప్రభుత్వం’

నారాయణఖేడ్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ మాట మరిచిందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి అలిగే జీవన్‌కుమార్, స్థానిక నాయకులు శివాజీ, ప్రశాంత్, రాజు, అనిల్‌కుమార్, విజయ్, నర్సింలు, ప్రవీణ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. బీజేపీ నాయకులు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించిందన్నారు.

అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ జాతీయ నాయకురాలు సుష్మాస్వరాజ్ చట్ట సభల్లోను వర్గీకరణ విషయాన్ని ప్రస్తావించారన్నారు. ప్రస్తుతం ఆ పార్టీనే అధికారంలో ఉన్నప్పటికీ వర్గీకరణ గురించి నోరు మెదపడం లేదన్నారు.

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



సామూహిక వరలక్ష్మీ వ్రతాల కార్యక్రమంలో పాల్గొని సందేశం ఇస్తున్న సంగ్రాం మహరాజ్



వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తున్న మహిళలు

నారాయణఖేడ్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు మన పండుగలు చిహ్నాలుగా నిలుస్తాయని వాటిని ఘనంగా జరుపుకోవాలని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజ్ అన్నారు. శుక్రవారం స్థానిక సరస్వతీ శిశుమందిర్ ఆధ్వర్యంలో రామమందిర్‌లో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. శ్రావణ మాసం ఎంతో విశిష్టత కలిగిన మాసమన్నారు. ఈ మాసం దేవతలకు చాలా ఇష్టమైన మాసమన్నారు. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి కూడా శ్రావణమాసంలోని శ్రావణ నక్షత్రంలోనే జన్మించాడన్నారు. ఈ మాసంలో మహాలక్ష్మిని పూజిస్తే సకల శుభాలు చేకూరుతాయని, అందువల్ల అమావాస్య తరువాత వచ్చే రెండో శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరుపుకుంటున్నామన్నారు. వ్యక్తిగతంగా చేసే పూజలకంటే సమష్టిగా చేసే పూజలతో ఫలితాలు అధికంగా ఉంటాయన్నారు. వరలక్ష్మీ వ్రతాలతో సకల శుభాలు అష్టఐశ్వర్యాలు చేకూరాలని అమ్మవారిని పూజించుకుంటామన్నారు. కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షులు దోండి రావు, గణేశ్‌మహారాజ్, కోశాధికారి త్యార్ల వీరయ్య, ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధి సత్యంజీ, ప్రబంధకారిణి బాధ్యులు సాంబయ్యగారి నారాయణ, పాఠశాల ప్రధానాచార్యులు సంజీవరెడ్డి, ఆచార్యులు, మాతాజీలు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో

సిర్గాపూర్: శ్రావణ మాసపు శుక్రవారం సందర్భంగా మండలంలో వరలక్ష్మి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో భక్తులు శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. తమ తమ ఇళ్లల్లో లక్ష్మి మాతను పూజించి పిండి వంటలు చేసి బంధు మిత్రులకు నిండు ముత్తైదలకు పసుపు కుంకుమలు, వాయినాలు ఇచ్చి ఆశీర్వదనాలు తీసుకొన్నారు.

గొర్రెకాపరుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

• ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



గొర్రె కాపరులకు పశుగ్రాసం విత్తనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, గొర్రె కాపరుల సహకార సంఘం చైర్మన్ మల్‌శెట్టి యాదవ్

నారాయణఖేడ్: గొర్రె కాపరుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సంజీవన్‌రావుపేట, గంగాపూర్‌లో గొర్రె కాపరులకు గొర్రెల యూనిట్లను ఉచిత పశుగ్రాసం విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు గొర్రె కాపరుల ఓట్లతో పబ్బం గడుపుకున్నప్పటికీ వారి సంక్షేమానికి పాటు పడలేదన్నారు. తమ ప్రభుత్వం అలా కాకుండా గొర్రె కాపరులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టిందన్నారు. గొర్రెకాపరులు వృత్తిలో భాగంగా గట్లవెంట తిరుగుతూ ప్రమాదాలకు గురవతారని, అందువల్ల వారికి బీమా సౌకర్యాన్ని కూడా కల్పించడం జరిగిందన్నారు. గతంలో కేవలం లక్ష రూపాయల వరకే బీమా పరిమితి ఉండేదని ప్రస్తుతం ఐదు లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. గొర్రెకాపరులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గొర్రెకాపరుల సహకర సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ మల్‌శెట్టి మాట్లాడుతూ గొర్రె కాపరుల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నాడన్నారు. గొర్రె కాపరులకు ఒక్కొక్కరికీ 25 శాతం సబ్సిడీపై గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. భీమా సౌకర్యాన్ని కూడా పెంచడం జరిగిందన్నారు. గొర్రెల షెడ్లకు గొర్రె కాపరుల కమ్యూనిటీ హాల్స్ కోసం కూడా కృషి చేస్తున్నామన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు మాణిక్‌గౌడ్, సర్పంచ్‌లు నిర్మల నర్సింలు, నారాయణ, తుర్కపల్లి ఎంపీటీసీ దత్తుగౌడ్, విరామ ఎంపీడీవో పాపిరెడ్డి, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ సర్పంచ్ ముత్యాల కిష్టయ్య, గొర్రెకాపరుల సంఘాల మండలాల అధ్యక్షుడు గోపాల్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

కల్హేర్‌లో...

కల్హేర్: నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని విద్యుత్ సమస్య లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఖానాపూర్(కె) గ్రామశివారులో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చేశామని, ఇంకా ఎక్కడ సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని ఫలితంగా అన్ని రకాలుగా సమస్యలు ఏర్పడినట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌ఈ రవికుమార్, డీఈ శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ దిలీప్‌కుమార్, నాయకులు రాంసింగ్, కిష్టారెడ్డి, వెంకటేశం, నర్వ బాల్‌రాజ్ సాగర్ పాల్గొన్నారు.

నత్తనడకన ఆర్ అండ్ బీ కరస్‌గుత్తి రోడ్డు

• పట్టించుకోని అధికారులు

• ఇబ్బందుల్లో వాహన చోదకులు




నాగల్‌గిద్ద నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఒక వైపు తవ్వి వదిలేసిన దృశ్యం

నాగల్‌గిద్ద: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వ కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నప్పటికీ కాంట్రాక్టరు ఇష్టారాజ్యంగా పనులు చేయడంతో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. నాగల్‌గిద్ద నుంచి కరస్‌గుత్తి బాడర్ తండా వరకు 11 కిలో మీటర్ల రోడ్డు వెడల్పుకు ప్రభుత్వం రూ.12 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులకు 6.3.2017 తేదినాడు భారీనీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేశారు.

రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా నాగల్‌గిద్ద నుంచి దామర్‌గిద్ద వరకు ఎడమ వైపు రోడ్డుకు గుంతలు తవ్వి పనులు నిలిపి వేశారు. ఈ రూట్లోని రోడ్డు సింగిల్‌లైన్ కావడంతో ఒక వైపు గుంతలు తవ్వడంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేపస్తున్నారు. కొన్ని సందర్భాలలో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి గాయాల పాలు అయినట్లు పలువురు తెలిపారు. ఐదు నెలలు అవుతున్నా పనులు నత్తనడకన కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి ఈరూట్లోని రోడ్డు పనులను వేగవంతం చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

ప్రమాదకరంగా మారిన రోడ్డు



నాగల్‌గిద్ద నుంచి రోడ్డు వెడల్పు కోసం ఒక్క వైపు గుంతలు తవ్వి వదిలేశారు. ఈ రోడ్డుపై ప్రయాణం అతి ప్రమాదకరంగా మారింది. దీనిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పనులు వేగవంతం చేయాలి.

- కరుణసాగర్‌రెడ్డి, వాహన చోదకుడు

జహీరాబాద్ సినిమాలు

మోహన్	ఫిదా
సినీమ్యాక్స్	నక్షత్రం
అనురాగ్	గౌతంనంద



ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట మొక్కలు నాటుతున్న ఎంఈవో శ్రీనివాస్

'హరితహారాన్ని విజయవంతం చేయాలి'

రాయికోడ్: హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సమన్వయంతో విజయవంతం చేయాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఎంఆర్‌సీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడంతో వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చున్నారు. మొక్కలు నాటడంతోనే సరిపెట్టుకోకుండా వాటికి రక్షణ కల్పించాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది అనీల్‌కుమార్, మోహన్, జనార్దన్, సిద్ధు ఉన్నారు.

గీతారెడ్డికి స్వాగతం పలికిన యువజనకాంగ్రెస్ నాయకులు



గీతారెడ్డికి స్వాగతం పలుకుతున్న యువజనకాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్: ఏఐపీసీ దక్షిణజోన్ సమన్వయకర్తగా ఎన్నికైన జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి శుక్రవారం ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు రావడంతో విమానాశ్రయంలో జహీరాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతించారు. గీతారెడ్డిని సన్మానించి, పుష్పగుచ్ఛాలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి పదవిని కట్టబెట్టినందుకు కేంద్ర, రాష్ట్ర నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో జహీరాబాద్ పార్లమెంట్ యువజనవిభాగం అధ్యక్షురాలు మేఘనారెడ్డి, జహీరాబాద్ అసెంబ్లీ యువజనవిభాగం నాయకుడు జాఫర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

మేదపల్లిలో భూ సమస్యలపై గ్రామసభ

ఝరాసంగం: మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో రెవెన్యూకు సంబంధించిన భూసమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవాలని రెవెన్యూ అధికారులు గ్రామస్థులకు తెలియజేశారు. ఫౌతి పట్టామార్పిడి, ఆన్‌లైన్ సమస్యలు వంటివి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామానికి చెందిన కొంతమందికి రెవెన్యూ అధికారి ఫౌతి పట్టామార్పిడి సర్టిఫికేట్‌ను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేశ్, గ్రామస్థులు సంగమేశ్వర్‌పాటిల్, ఖలీల్‌పటేల్, వీఆర్వో మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

రాయికోడ్‌లో పారిశుధ్య పనులు

రాయికోడ్: వర్షాకాలం ప్రారంభయిన దృష్ట్యా గ్రామంలోని మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని శుక్రవారం ట్రాక్టర్లు, ఎక్స్‌కవేటర్లలతో తొలిగించారు. ప్రధాన రహదారి పక్కనగల డ్రైనేజీల్లోని మట్టిని ట్రాక్టర్లద్వారా ఎత్తివేస్తున్నారు. పలు కాలనీల్లో కూడా కూలీలచే పారిశుద్ధ్యం పనులను నిర్వహిస్తున్నారు. పలు కాలనీల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించివేశారు. త్వరలోనే పలు కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందని గ్రామసర్పంచ్ బక్కాగౌడ్ తెలిపారు.



మురుగుకాల్వలోని మట్టిని తీసివేస్తున్న దృశ్యం

గదులు లేక మధ్యాహ్న భోజన నిర్వాహకుల కష్టాలు



బోప్పన్‌పల్లి గ్రామంలో పాఠశాల ఆరుబయట మధ్యాహ్న భోజనం వండుతున్న నిర్వాహకురాలు

- ఆరుబయట వంటలు
- నత్తనడకన ఉపాధి హామీ వంట గదుల పనులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో నిర్వాహకులు

ఝరాసంగం: గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తుంది. ఈ పథకం నిర్వహన బాగునప్పటికీ విద్యార్థుల కోసం భోజనం వండేందుకు పాఠశాలలో వంట గదులు లేక పోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులు తీవ్ర కష్టాలు పడుతున్నారు. విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనాన్ని నిర్వాహకులు వారి ఇళ్ల వద్దనే వంట చేసుకుని రావాల్సిన పరిస్థితి ఉంది. ఉపాధి హామీ పథకం కింద వంట గదులు నిర్మించాల్సి ఉన్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా పనులు అంతంతా మాత్రంగానే కొనసాగుతున్నాయి. మండలంలో ప్రాథమిక పాఠశాలలు 35, ప్రాథమికోన్నత 16, ఉన్నత పాఠశాలలు 6, ఆదర్శ పాఠశాల 1, కస్తూర్బా విద్యాలయం 1 ఉన్నాయి. మొత్తం ఈ పాఠశాలల్లో 4369 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో 12 పాఠశాలల్లోనే వంటగదులు ఉన్నాయి. మిగతా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన గదులు లేక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఉన్నత పాఠశాలలో వంట గది లేక పోవడంతో విద్యార్థుల కోసం కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన మరుగుదొడ్లలో నిర్వాహకురాల మధ్యాహ్న భోజనం వండుతున్నారు. అదే విధంగా ఆదర్శ పాఠశాలలో రేకుల షెడ్‌లో వంటను వండి విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ఈ రేకుల షెడ్ ఏప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి ఉంది. ఉపాధి హామీ పథకం కింద మండలానికి కొన్ని రోజుల క్రితం 20 వంట గదులు మంజూరయ్యాయి. కాని అధికారుల అలసత్వం కారణంగా నత్తనడకన పనులు నడుస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు కూడా ప్రారంభం కాలేదు. వంట గదులు లేక పోవడంతో విద్యార్థులకు వంటను ఇళ్ల వద్ద వండుకొని రావాల్సి ఉందని నిర్వాహకులు వాపోయ్యారు. వంట గదులు లేకపోవడం ఒక్కెత్తు అయితే కట్టెల పొయ్యిల మీద వంట చేయడం వల్ల కళ్లు మసిబారిపోతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంట గదులు లేని పాఠశాలలో వంట గదులు నిర్మించాలని ఆయా గ్రామాలలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు కోరుతున్నారు.

వర్షం పడితే ఇళ్ల వద్ద మధ్యాహ్న భోజనం వండుకొస్తున్నాం



తమ పాఠశాలలో వంట గది లేక పోవడంతో వర్షం పడితే విద్యార్థులకు ఇళ్ల వద్ద వంటలను చేసుకొని వస్తున్నాం. కట్టెల పోయ్యి మీద వంటలను చేయడంతో కళ్ల మసిబారుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల ఆరుబయట వంటలను చేస్తున్నాం.

-శాంతమ్మ, బర్దీపూర్

ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



శిశుమందిర్ పాఠశాలలో సామూహికంగా వరలక్ష్మీవ్రతాలు చేస్తున్న మహిళలు

జహీరాబాద్: జహీరాబాద్ డివిజన్‌లోని కోహీర్, ఝరాసంగం, న్యాల్‌కల్, జహీరాబాద్, మొగుడంపల్లి, రాయికోడ్ మండలాల్లో శుక్రవారం వరలక్ష్మీవ్రత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందుగావచ్చే శుక్రవారం రోజున మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. మహావిష్ణువు అర్ధాంగి మహాలక్ష్మిని ఆరాధిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వాసంతో ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన మహిళలు తమ ఇళ్లల్లో వరలక్ష్మీవ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పొద్దున్నే లేచి ఇళ్లను శుభ్రపరుచుకుని వరలక్ష్మీప్రతిమను పూజాగదిలో అలంకరించి ఇరుగుపొరుగు మహిళలను ఆహ్వానించి వ్రతాన్ని ఆచరించారు. అలాగే, వివిధ విద్యాలయాల్లో సామూహిక వరలక్ష్మీవ్రతాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీసరస్వతీ శిశుమందిర్, శ్రీమాణిక్‌ప్రభు ఉన్నత పాఠశాలతో పాటు పట్టణంలోని పలు పాఠశాలల్లో వరలక్ష్మీవ్రతం సామూహికంగా నిర్వహించారు. . ఈ వరలక్ష్మీవ్రత కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం దంపతులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్, వెంకటయ్య, ఉపాధ్యాయులు, టీఆర్‌ఎస్వీ నాయకులు పరుశురాం పాల్గొన్నారు.

రాయికోడ్‌లో

రాయికోడ్: మండలకేంద్రమైన రాయికోడ్‌తో పాటు, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. రాయికోడ్‌లోని ముమ్మాదేవి ఆలయంలో, పాండురంగేశ్వర ఆలయంలో, వీరభద్రేశ్వర ఆలయాల్లో ఆలయ అర్చకులు లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఇళ్లల్లో మహిళలు లక్ష్మీదేవి అమ్మవారికి పూజలు నిర్వహించి వివిధ రకాల వంటకాలను వండి నైవేద్యాలను సమర్పించుకున్నారు. వ్యాపారులు తమ దుకాణాల్లో పురోహితులచే పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మహిళలు పాల్గొన్నారు.

ఝరాసంగంలో

ఝరాసంగం: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మహిళలు వరలక్ష్మీవ్రతాలను భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిన్నాపెద్ద తేడా లేకుండా ఇళ్లల్లో పూజలను నిర్వహించారు. కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని మహిళలు వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో వరలక్ష్మీవ్రతాలను మహిళలు సంప్రదాయంగా నిర్వహిస్తుంటారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేశారు.

'వామపక్షాలను అవమానపర్చినందుకు సీఎం క్షమాపణ చెప్పాలి'

జహీరాబాద్: వామపక్షాలపై, సామాజిక తరగతులపై ముఖ్యమంత్రి అవమానపర్చడాన్ని నిరసిస్తూ టీమాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు రాంచెందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాయిని మరిచి మాట్లాడటం సరైంది కాదన్నారు. వామపక్షాలు ఎక్కడున్నాయని అనడం సరికాదని అన్నారు. వామపక్షాలంటేనే ఆయనకు భయమెందుకని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం గురించి ఏమాత్రం అవగాహనలేని విధంగా చేసి భయపెడ్తామనుకోవడం భ్రమేనన్నారు. వామపక్షాలను విమర్శించినవారు కాలగర్భంలో కలిసిపోయారని కేసీఆర్ కూడా అదే పరిస్థితి ఏర్పడనుందన్నారు. ప్రజలు విశ్వాసంతో ఓట్లువేస్తే మూడేళ్ల పాలనలో వివిధ రకాలుగా ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడిన ప్రభుత్వం టీఆర్‌ఎస్ అని అన్నారు. అందరినీ ఆదుకుంటున్నామని ప్రభుత్వం చెబుతుంటే ఉద్యమాలు, ఆందోళనలు ఎందుకు జరుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు.

సీఎం వైఖరిలో మార్పురానిపక్షంలో ఆయన భాషలోనే ప్రజలు సమాధానమిస్తారని అన్నారు. వెంటనే వామపక్షాలకు, సామాజిక తరగతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమసంఘం నాయకుడు రాజునాయక్, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ఇస్మాలప్ప, ఆవాజ్ జంగ్, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు హర్షిత్, సలీమోద్దీన్, దన్‌రాజ్, శాంతప్ప, బాబుమియా, రాములు, జయప్ప, లాలప్ప పాల్గొన్నారు.

వర్గీకరణకై ఒత్తిడి తేవాలని ఎంపీకి వినతి

జహీరాబాద్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం లభించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు ఎంపీతో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రవికిరణ్, బండి మోహన్, డేవిడ్, నర్సిములు, రమేష్, అశోక్‌లు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా రాజంపేటలోని లక్ష్మి ఆలయంలో భక్తుల రద్దీ

సౌభాగ్యలక్ష్మీ..రావమ్మా!

శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలో పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.









సిద్దిపేట సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న యువతి, మెదక్‌లోని జీకేఆర్ గార్డెన్‌లో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు, రాజంపేటలో వరలక్ష్మి వ్రతాలు చేస్తున్న మహిళలు, అమ్మవారి ప్రత్యేక అలంకరణ



సిద్ధాంతి మహేశ్వర శర్మ

రాఖీ పౌర్ణమి రోజు చంద్రగ్రహణం

- **ఉదయం 11 లోపే రాఖీ కట్టాలి**
- **మధ్యాహ్నం 2 లోపే భోజనాలు చేయాలి**
- **మహేశ్వర సిద్ధాంత శర్మ**

సంగారెడ్డి రూరల్ : అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగానికి, అనుబంధానికి, ఆత్మీయతలకు ప్రతిబింబంగా నిలిచేది రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పండగ. పౌర్ణమి రోజునే చంద్రగ్రహణం రానున్నదని సిద్ధాంతి మహేశ్వర సిద్ధాంత శర్మ తెలిపారు. ఆగస్టు 7వ తేది శ్రావణ శుద్ధ పౌర్ణమి రోజు శ్రవణా నక్షత్రం, మకర రాశిలో గ్రహణం ఏర్పడుతుందని ఆయన వెల్లడించారు. ఈ చంద్రగ్రహణం 10.52 నిమిషాలకు వచి రాత్రి 12.48 గంటల వరకు ఉంటుందన్నారు. కావున ఉదయం చేయాల్సిన కార్యక్రమాలు నిర్వహించకోవచ్చు, నూతన యజ్ఞ పవిత్ర ధారణ చేసుకోవచ్చని, కానీ నవ ఉపకర్మ చేయకూడదని తెలిపారు. భాద్రపద కర్మ పౌర్ణమి రోజున ఆచరించాలని చెప్పారు. రాఖీపౌర్ణమి రోజున గ్రహణం వస్తున్నందున అన్నా, తమ్ముళ్లకు రక్షాబంధన్ ఉదయం 11 గంటలలోపే కట్టాలని, మధ్యాహ్నం రెండు గంటల వరకు భోజనాలు ముగించుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో భోజనం చేయరాదన్నారు. బాలలు, వృద్ధులు, వ్యాధిగ్రస్థులు, ఉపవాస దీక్షలు పాటించని వారు రాత్రి 8 గంటల లోపు భోజనాలు చేయొచ్చన్నారు. కొత్త జంధ్యం వేసుకునే వారు ఉదయం 10.30 గంటల లోపు వేసుకోవాలని, ఆలయాల్లో ఉదయం 10.45 గంటల వరకు పూజల నిమిత్తం దర్శనం కల్పించి ఆలయాలను మూసివేయాలని సూచించారు. ఈ ఏడు ఉపనయనం చేసుకున్న వారు ఉపకర్మ చేయకూడదని తెలిపారు. రుగ్వేదులు భాద్రపద శుద్ధ త్రయోదశి సోమవారం, యజుర్వేదులు భాద్రపద శుద్ధపూర్ణిమ బుధవారం ఉపకర్మ ఆచరించాలని వెల్లడించారు. రాఖీ పౌర్ణమి రోజున యజ్ఞోపవిత ధారణ చేసుకునే వారు సోమ, మంగళవారం రెండు రోజుల పాటు యజ్ఞోపవీత ధారణ చేసుకోవాలన్నారు. గ్రహణం ముగిసిన అనంతరం ఇంటిని శుభ్రంగా నీటితో కడిగి భగవంతుడికి ప్రత్యేక పూజలు చేసి దినచర్య కార్యక్రమాలు చేసుకోవాలని సూచించారు.

వంద పడకలకు గ్రహణం

- **వైద్యుల కొరతతో అందని కార్పొరేట్ వైద్యం**
- **నర్సులు ఫుల్... వైద్యులు నిల్**
- **అంబులెన్స్ ఉన్నా డ్రైవర్ లేని దుస్థితి**
- **టెక్నీషియన్ లేక మూలన పడిన స్కానింగ్‌మిషన్**
- **ప్రైవేటు ల్యాబ్‌ల దందాకు సిబ్బంది సహకారం?**
- **పటాన్‌చెరు ఏరియా ఆసుపత్రిని వీడని సమస్యలు**

పటాన్‌చెరు : పటాన్‌చెరు వందపడకల ప్రభుత్వ ఆసుత్రిని సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులకు చెక్ పెట్టాలని ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు యథాతథంగానే ఉంటున్నాయి. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన టంగుటూరి అంజయ్య స్మారక వందపడకల ఆసుపత్రిలో పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన తయారైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి విశాలమైన భవనం, మౌలిక వసతులు కల్పించినా ఆశించిన స్థాయిలో ప్రజలకు వైద్యం అందడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పేరుకు వంద పడకల ఆసుపత్రి అని ప్రకటించినా అందుకు తగ్గట్టుగా సేవలు అందుబాటులోకి రాలేదు.

ఆస్పత్రిలో అవసరం మేరకు సిబ్బంది అందుబాటులో లేరు. రోజురోజుకీ రోగుల సంఖ్య పెరుగుతున్నా సేవలు మాత్రం ఆస్థాయిలో అందడం లేదు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, జిన్నారం, గుమ్మడిదల, అమీన్‌పూర్ మండలాల నుంచి నిత్యం పెద్దఎత్తున ఆసుపత్రికి రోగులు వస్తున్నారు. అవుట్‌పేషెంట్ల సంఖ్య రెండు వందల పైచిలుకుగా ఉంది. కేవలం డ్యూటీ డాక్టర్లు వారిని పరీక్షించి మందులు ఇచ్చి పంపిస్తున్నారు. సీరియస్ రోగులు వస్తే ఇక్కడ వైద్యం చేయడం కుదరదని సంగారెడ్డి లేదా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి పంపిస్తున్నారు. ఆసుపత్రిలో కీలకమైన నలుగురు సివిల్ సర్జన్ పోస్టులకు కేవలం ఒక్కరితోనే నెట్టుకు వస్తున్నారు. సహాయకులుగా పనిచేసే సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు మొత్తం 12 ఉండగా అందులో 9 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. అందులో సగానికి పైగా డాక్టర్లు కాంట్రాక్టు పద్ధతిలోనే నియమించారు. మొత్తం 24 మంది నర్సులకుగాను 23 మందిని నియమించారు. ఆసుపత్రిలో ఎంతో కీలకమైన రేడియాలోజిస్ట్ పోస్టు ఇంతవరకు భర్తీ కాలేదు. సర్జరీలు చేసేందుకు కావాల్సిన మత్తుడాక్టర్ అనస్తీషియా పోస్టు సైతం ఇంతవరకు భర్తీ చేయలేదు. ఇక పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మొత్తం 19 పారామెడికల్ సిబ్బందికి గాను 13 పోస్టులు ఖాళీగా ఉండటం గమనార్హం. హెడ్‌నర్స్, హెల్త్‌ఇన్‌స్పెక్టర్, రేడియోగ్రాఫర్, ఫిజియోథోరపిస్ట్, డీఆర్‌ఏ, జూనియర్ అనలిస్ట్, రెఫ్రాక్షనిస్ట్, ఆడియోటెక్నీషియన్, ల్యాబ్‌అటెండర్, అంబులెన్స్‌డ్రైవర్, ఎలక్ట్రీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉదయం అవుట్‌పేషెంట్లతో కలకలలాడుతూ సాయంత్రానికి బోసిపోతోంది. మధ్యాహ్నం తరువాత దాదాపు అన్ని రకాల వైద్య సేవలను నిలిపివేస్తున్నారు. రాత్రి ప్రమాదాలకు గురై వచ్చే వారిని గాంధీకి పంపించి చేతులు దులుపుకుంటున్నారు. ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్నా డ్రైవర్ లేకపోవడం గమనార్హం.

హైరిస్క్ సెంటర్‌లో సమస్యల తిష్ట

ఆర్భాటంగా ఏర్పాటు చేసిన హైరిస్ సెంటర్‌కు మంచి ఆదరణ లభించింది. నెలకు సరాసరి సుమారు 120 నుంచి 150 వరకు కాన్పులను నిర్వహిస్తున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల వారు పెద్ద ఎత్తున సెంటర్‌కు వస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు భారం కావడంతో ఎక్కువగా వందపడకల ఆసుపత్రిపై ఆధారపడుతున్నారు. కాగా సిబ్బంది కొరత, వసతుల లేమి వల్ల ఆశించిన స్థాయిలో హైరిస్క్ సెంటర్ పనిచేయడం లేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అత్యవసర సమయంలో ఆపరేషన్లు చేసేందుకు అనస్తీషియా డాక్టర్ అందుబాటులో లేరు. హైరిస్క్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటి నుంచి భర్తీ చేయలేకపోయారు. ఇక ల్యాబ్ టెస్టుల నివేదికలను విశ్లేషించే కీలకమైన రేడియాలజిస్ట్ పోస్టు భర్తీ కాలేదు. కేవలం ఇద్దరు గైనకాలజిస్టుల పర్యవేక్షణలో నెలకు వందకు పైగా కాన్పులు జరుగుతున్నాయి. ఆసుపత్రికి నలుగురు అవసరం కాగా కేవలం ఇద్దరే పనిభారం మోస్తున్నారు. ఇద్దరు గైనకాలజిస్టులలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వసుంధర ఒకరు. ఒక వైపు ఆసుపత్రి నిర్వహణ బాధ్యతతో పాటు మరో వైపు కాన్పుల నిర్వహణ తలకుమించిన భారంగా మారింది. ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో సర్జరీలు చేయడం క్లిష్టంగా మారింది.



ఆస్పత్రిలో కిక్కిరిసిన రోగులు

సిబ్బంది కొరతతో ప్రైవేటు ల్యాబ్‌లకు

పారామెడికల్ సిబ్బంది కొరతతో ప్రైవేటు ల్యాబ్‌లకు కాసుల పంట కురుస్తోంది. ఆసుపత్రి చుట్టుపక్కలు పది వరకు ప్రైవేటు ల్యాబ్‌లు ఏర్పాటయ్యాయి. ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఉన్నా టెక్నీషియన్ లేడన్న సాకుతో ప్రైవేటు ల్యాబ్‌కు పంపుతున్నారు. ఆసుపత్రి సిబ్బంది లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకుని కమీషన్లు తీసుకుంటున్నారన్న ఆరోణలు వ్యక్తం అవుతున్నాయి. హైరిస్క్ సెంటర్‌లో సిబ్బంది కొరతపై ఆసుపత్రి సూపరెంటెండ్ ఉన్నతాధికారులకు అనేక మార్లు నివేదికలు పంపించారు. ఇద్దరు గైనకాలజిస్టులు, ఇద్దరు పిడియాట్రీషియన్లు, ముగ్గురు మెటర్నరీ అసిస్టెంట్‌లు, పదిమంది సానిటేషన్ సిబ్బందిని నియమించాల్సిన అవరసరముంది.



ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రారంభిస్తున్న హరీశ్‌రావు, పక్కన వివేక్, వినోద్ తదితరులు

అంతర్జాతీయ స్థాయిలో సిద్దిపేట మార్మోగాలి

వసతులను సద్వినియోగం చేసుకోవాలి ● ఒలింపిక్ స్థాయిలో ఆధునిక స్విమ్మింగ్‌పూల్
విద్యార్థులకు శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు అవసరం : మంత్రి హరీశ్‌రావు
హరీశ్‌లాంటి నాయకుడు ఉండడం సిద్దిపేటవాసుల అదృష్టం ● దేశానికి ఐకాన్‌గా జిల్లా
హెచ్‌సీఏ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.వివేక్



తైక్వాండో ప్రదర్శనను తిలకిస్తున్న మంత్రి, తదితరులు

సిద్దిపేట మున్సిపాలిటీ : అంతర్జాతీయస్థాయిలో ఆడగలిగేలా క్రీడాకారులను అందించి సిద్దిపేట పేరును మార్మోగేలా చేయటమే లక్ష్యమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో మినీ స్టేడియం, ఆఫీసర్స్ క్లబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన బహిరంగ సభలో మాట్లాడారు. అన్ని రంగాల్లో పట్టుదలగా ముందుకెళ్తున్న సిద్దిపేట పట్టణంలో, ఇప్పటి నుంచి కేవలం జిల్లా, రాష్ట్ర స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయస్థాయిలో పాల్గొనేలా క్రీడాకారులను దేశానికి అందించటమే సిద్దిపేట క్రీడాకారుల లక్ష్యంగా ఉండాలని అన్నారు. అన్ని హంగులతో రూపొందించిన మినీ స్టేడియాన్ని పట్టణంలోని క్రీడాకారులకు అందిస్తున్నామని, ఇక దానిని సరిగ్గా ఉపయోగించుకుని మంచి పేరు తెచ్చుకునే బాధ్యత వారిదేనన్నారు. ఇప్పటికే 16 రకాల క్రీడలకు సంబధించిన అధునాతన సౌకర్యాలు మినీ స్టేడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక క్రీడాకారుడు తనకు ఎలాంటి సౌకర్యాలు కావాలని కోరుకుంటాడో అలాంటి సౌకర్యాలు అన్నింటినీ కల్పించామని, ఇంకా ఇవి సరిపోకుంటే పెంచుతామని కూడా తెలియజేశారు. ఆధునిక జిమ్ సౌకర్యం, ఒలపింక్‌స్థాయి సౌకర్యాలతో స్విమ్మింగ్ పూల్, క్రీడా కోర్టులు, డ్రెస్సింగ్ రూమ్స్ ఇలా అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుకెళ్తున్న సిద్దిపేట పట్టణం ఇప్పటి నుంచి క్రీడారంగంలో కూడా ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఎందుకంటే క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేయటం గొప్పకాదని, వాటిని సరియైన రీతిలో సద్వినియోగం చేసుకోవటం ముఖ్యమని అన్నారు. క్రీడాకారుల కోరిక మేరకు ఇప్పటికే ఉన్న షటిల్ కోర్టుకు అదనంగా ఇంకో 4 కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కష్టానికి ప్రతిఫలం కనిపించాలంటే సిద్దిపేట స్టేడియం ప్రతినిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడా పోటీలను నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు, యువకులకు శారీరక మానసిక ధృడత్వానికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల వల్ల కలిగే ఏకాగ్రతతో పాటు చదువులో కూడా రాణించవచ్చని తెలిపారు.

ఆఫీసర్స్ క్లబ్ ప్రారంభం

సిద్దిపేట జిల్లా అయ్యాక చాలా మంది జిల్లాస్థాయి అధికారులు ఇక్కడకు వచ్చారని మంత్రి గుర్తుచేశారు. అన్ని శాఖల్లో ఉన్న గెజిటెడ్, జిల్లాస్థాయి అధికారులకు కావలసిన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఆఫీసర్స్ క్లబ్‌ను కూడా ప్రారంభించామని చెప్పారు. ఆఫీసర్లు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మంచి సేవలు అందించగలుగుతారని మంత్రి అన్నారు. అందుకే వారికోసం జిమ్, క్రీడా వసతులు కలిగిన క్లబ్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ పని చేసి బదీలలపై వెళ్లిన అధికారులు వేరే ప్రాంతాల్లో కూడా సిద్దిపేటను, సిద్దిపేట ప్రజలను గుర్తుంచుకునేలా ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశామన్నారు.

సిద్దిపేట రోల్‌మోడల్

మంత్రి హరీశ్‌రావును నాయకుడిగా కలిగి ఉండటం సిద్దిపేట వాసుల అదృష్టమని హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రభుత్వ సలహదారు జి.వివేక్ అన్నారు. శుక్రవారం ఆయన మినీస్టేడియం, ఆఫీసర్స్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కలలు కంటున్న బంగారు తెలంగాణ సాధనలో హరీశ్‌రావు అలుపెరుగని సైనికుడిలా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏదైనా రోల్ మోడల్ జిల్లా ఉందంటే అది సిద్దిపేటే అని అన్నారు. సిద్దిపేటకు సంబధించిన ఏదైనా పని ఉందటే ఒకటికి నాలుగుసార్లు గుర్తు చేస్తూ పని పూర్తయ్యేంత వరకు పట్టు వదలడని చెప్పారు. మంచి నాయకుడని, అన్ని విషయాల్లో హరీశ్‌రావును ఆదర్శంగా తీసుకోవచ్చని ప్రశంసల్లో ముంచెత్తాడు. తమ కుటుంబానికి సిద్దిపేట నియోజకవర్గంతో ఎప్పటి నుంచో దగ్గరి సంబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. తమ తండ్రి వెంకటస్వామి సిద్దిపేట నుంచి ఎంపీగా పని చేశారని గుర్తుచేసుకున్నారు. మినీ స్టేడియంలో ఫ్లడ్‌లైట్ల ఏర్పాటు, మెకనైజ్‌డ్ రోలర్, గ్రాస్ రోలర్, కట్టర్ లాంటి సౌకర్యాలను వారం రోజుల్లో అందిస్తామని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జి.వినోద్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారుఖ్‌హుస్సేన్, పాతూరి సుధాకర్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామరెడ్డి, జేసీ పద్మాకర్, మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు, కౌన్సిలర్లు ప్రవీణ్‌కుమార్, మల్లికార్జున్, వెంకట్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, జావేద్, మోయిజ్, నాయకులు, క్రీడాకారులు తదితరుల పాల్గొన్నారు.



వివేక్‌తో చెస్ ఆడుతూ



మినీ స్టేడియంలో టేబుల్‌టెన్నిస్ ఆడుతున్న మంత్రి హరీశ్‌రావు



బౌలింగ్ వేస్తున్న హరీశ్‌రావు

ఆరడుగుల ఆల్‌రౌండర్



బ్యాడ్మింటన్ ఆడుతూ పరిగెడుతున్న మంత్రి



బ్యాట్‌పట్టిన మంత్రి..



విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడుతున్న హరీశ్‌రావు

సిద్దిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన మినీస్టేడియాన్ని శుక్రవారం మంత్రిహరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా క్రికెట్, వాలీబాల్, చెస్, బ్యాడ్మింటన్, టేబుల్‌టెన్నిస్ తదితర ఆటలు ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాలని వివిధ ఆటలు ఆడినట్లు మంత్రి తెలిపారు.

- సిద్దిపేట జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు

2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు

3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు

4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు

5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు

6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు

8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు

9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు

10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు

11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు

12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు

13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు

14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు

15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు

16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు

17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు

18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు

19. ప్రకటనలు: అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు

20. ప్రకటనలు: ఏ సెకను నిమిషం కాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special


కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14

22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు

27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D

28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA

29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C

30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు

32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey


33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు

34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు

35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల ఐదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N

36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P


(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి

37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను

41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1

42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ	19) ఎ	27) సి	35) బి
2) సి	8) సి	14) బి	20) సి	28) ఎ	36) సి
3) బి	9) ఎ	15) సి	21) బి	29) సి	37) బి
4) సి	10) బి	16) బి	22) బి	30) ఎ	38) డి
5) ఎ	11) ఎ	17) ఎ	23) డి	31) బి	39) సి
6) సి	12) బి	18) సి	24) సి	32) బి	40) ఎ
			25) బి	33) సి	41) బి
			26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థోరాసిక్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు


ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతి నామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $35.9^{\circ}C$
బి) $25^{\circ}C$
సి) $42.9^{\circ}C$ డి) $51^{\circ}C$



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $125^{\circ}F$ బి) $84 - 92^{\circ}F$
సి) $100 - 102.5^{\circ}F$ డి) $110 - 114^{\circ}F$
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) $99.5^{\circ} - 101,5^{\circ}F$ బి) $82^{\circ} - 85^{\circ}F$
సి) $74.3^{\circ} - 76.5^{\circ}F$ డి) $105^{\circ} - 107^{\circ}F$
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.
1. ఉల్లి ఎ. కొమ్ము
2. బంగాళదుంప బి. లశునం
3. అల్లం సి. దుంపకాండం
డి. కందం
ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?
మొక్క - క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి - 16
2. వరి - 24
3. యాపిల్ - 34
ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

1) ఎ	9) సి	17) డి	27) సి	37) ఎ	47) సి
2) డి	10) ఎ	18) ఎ	28) ఎ	38) డి	48) డి
3) సి	11) బి	19) సి	29) సి	39) బి	49) డి
4) డి	12) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
5) బి	13) బి	21) బి	31) బి	41) బి	51) డి
6) బి	14) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
7) ఎ	15) ఎ	23) డి	33) బి	43) సి	53) డి
8) బి	16) సి	24) సి	34) సి	44) ఎ	54) ఎ
		25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు


జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవా రు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి


జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి



అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45

PVR ఇన్ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40

PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35

PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40

PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40

Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45

Cinépolis CCPL - MALKAJGIRI సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00

Cinépolis ATTAPUR సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45

TIVOLI SECUNDERABAD 10.50,1.50,7.45,10.30

Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

MIRAJ CINEMAS మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50

ASIAN CINE SQUARE UPPAL సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25

T ఎ/సి - 2.00,6.00,9.00

INOX GVK జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40

INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30

ASIAN CINEMAS ATTAPUR ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15

ASIAN CINEMAS 11.00,1.25,7.40,10.00

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ – వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

SVC దేవి 70 ఎ/సి - జనగాం

SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీ శ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సింధనూర్

ఓరుగల్లు మళ్లీ పునర్వ్యవస్థీకరణ

- వరంగల్, హన్మకొండగా రూరల్, అర్బన్ జిల్లాలు
- మార్పులకు సీఎం అంగీకారం,
- త్వరలో ప్రాథమిక నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాల పునర్వ్యవస్థీకరణ మళ్లీ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా తొలిదశలో పూర్వపు వరంగల్ జిల్లాను పునర్వ్యవస్థీకరించనున్నారు. జిల్లాల్లో భాగంగా వరంగల్ జిల్లా ఆరు ముక్కలయింది. జయశంకర్ భూపాలపల్లి, జనగామ, వరంగల్ ఆర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాలుగా ఏర్పడగా... జిల్లాలోని పలు మండలాలు సిద్దిపేట జిల్లాలో చేరాయి. అయితే ప్రధానంగా వరంగల్ రూరల్, ఆర్బన్ జిల్లాలే గందరగోళంగా మారాయి. హన్మకొండ జిల్లా కేంద్రంగా వరంగల్ ఆర్బన్ ఉండగా... జిల్లా కేంద్రంపై స్పష్టత లేకుండా వరంగల్ రూరల్ ఉంది. పరకాలలో జిల్లా కేంద్రంపెట్టాలని కొందరు, గీసుకొండలో పెట్టాలని ఇంకొందరు ఉద్యమాలు చేస్తున్నారు. అయితే గీసుకొండలో కలెక్టరేట్ కోసం 20 ఎకరాల అసైన్డ్‌భూమిని కూడా సేకరించారు. ఈ వివాదానికి శాశ్వతంగా పుల్‌స్టాప్ పెట్టడానికి వరంగల్ అర్బన్, రూరల్ అనే పేర్లను తొలగించి... వరంగల్ అర్బన్ పేరును హన్మకొండగా, రూరల్ పేరును వరంగల్‌గా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికోసం రెండు జిల్లాల్లోని మండలాలు, ప్రాంతాలను అటుఇటుగా మార్చనున్నారు. వరంగల్ రూరల్‌లో రెండు రెవెన్యూ డివిజన్లు ఉండగా 15 మండలాలున్నాయి. అర్బన్‌లో ఒకటే రెవెన్యూ డివిజన్ ఉండగా 11 మండలాలతో ఈ జిల్లా ఉంది. ఈ జిల్లాలో పూర్వపు కరీంనగర్ జిల్లాకు చెందిన మూడు మండలాలు కూడా ఉన్నాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని వరంగల్ జిల్లా పేరుతో ఏర్పాటు చేయనున్న జిల్లాలో చేర్చాలని నిర్ణయించారు. ఇక వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని హన్మకొండ జిల్లాలో చేర్చాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. దీనికోసం మళ్లీ జిల్లాల పునర్వ్యవస్థీకరణ కోసం ప్రిలిమనరీ నోటిఫికేషన్ విడుదల కానుంది.

ఆ తర్వాత 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ జరిపి ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి 11 నెలలు పూర్తయింది. అయితే ములుగును జిల్లా చేయాలనే డిమాండ్ ఇప్పటిదాకా సజీవంగా ఉంది. మంత్రి చందూలాల్ కూడా ములుగు జిల్లా కోసం చేయని ప్రయత్నాలు లేవు. రాజకీయంగా బలమైన జిల్లా ఆరుముక్కలు కావడంపై స్థానికులు సంతోషంగా లేరు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ ఆర్టీసీ బస్‌డిపోల మాదిరిగా జరిగిందని విమర్శలున్నాయి. దాంతో వరంగల్ జిల్లాకు తొలిదశలో న్యాయం చేయాలని సీఎం సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కొందరు సీఎం కేసీఆర్‌తో భేటీ కాగా, జిల్లాల పునర్వ్యవస్థీకరణలో కొన్ని మార్పులు ఆనివార్యమని, త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సమాచారం.

విద్యాకేంద్రంగా అర్బన్

హన్మకొండ జిల్లా కేంద్రంగా ఉన్న వరంగల్ అర్బన్ డిస్ట్రిక్ట్ విద్యాసంస్థలకు కేంద్రబిందువుగా ఉంది. కాకతీయ వర్సిటీతో పాటు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్) ఈ జిల్లాలోనే ఉన్నాయి. అత్యున్నత విద్యాసంస్థలకు నెలవుగా ఉన్న హన్మకొండ వరంగల్‌తో పోల్చితే ముందుంది. ఇక వరంగల్ పారిశ్రామిక ప్రాంతం. పారిశ్రామిక కార్యకలాపాలు, వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రం ఇదీ. కొత్త కలెక్టరేట్ ఈ ప్రాంతంలో వస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పలువురు సూచిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలాగా మారకుండా వరంగల్ పేరుతో జిల్లా ఉండాలని, వరంగల్ పట్టణంలోనే ఉంటే అభివృద్ధికి సూచిక అవుతుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు.

వీఆర్వోపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు

కల్హేర్: గృహంలో నిద్రిస్తున్న మాసాన్‌పల్లి వీఆర్వో బాల్‌రెడ్డిని అకారణంగా దూషించడమే కాకుండా, దాడికి పాల్పడిన మాసాన్‌పల్లి సర్పంచ్ గోపాల్, ఇసుక వ్యాపారి దత్తుపై కేసు నమోదు చేసినట్లు కల్హేర్ ఎస్‌ఐ ఏడు కొండలు శుక్రవారం తెలిపాడు. మహదేవపల్లి శివారులోని ఇసుక డంపుల వద్ద వీఆర్‌ఏలను కాపలా ఉంచిన వీఆర్వో బాల్‌రెడ్డిని ప్రశ్నించడానికి మాసాన్‌పల్లి చౌరస్తాలోని ఆయన అద్దెకు ఉంటున్న గృహాన్ని గురువారం రాత్రివెళ్లినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇసుక వద్ద ఎందుకు కాపలా పెట్టావని అకారణంగా దూషించడమే కాకుండా బాల్‌రెడ్డిపై ఇరువురు దాడి చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాధితుడు బాల్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సర్పంచ్ గోపాల్, కామారెడ్డి జిల్లా వెలగనూర్‌కు చెందిన ఇసుక వ్యాపారి దత్తుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఏడుకొండలు తెలిపాడు.

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

వరలక్ష్మి వ్రతాలతో భక్తి పారవశ్యం



సంగారెడ్డిలోని లక్ష్మి ఆలయంలో కొలువైన అమ్మవారు

సంగారెడ్డి టౌన్: శ్రావణ మాసం రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రం సంగారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాలతో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. పట్టణంలోని ఆయా ఆలయాల్లో వందలాది మంది మహిళలు భక్తి శ్రద్ధలతో సామూహిక వ్రతాలను నిర్వహించారు. సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలోని సహస్రార్జున క్షత్రియ సమాజ్ (ఎస్ఎస్‌కే) ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో 101 మంది మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. పురోహితుడు శ్యామ్‌సుందర్ పర్యవేక్షణలో వారు ఈ వ్రతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ సమాజ్ అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి కె.చందర్, ప్రతినిధులు దత్త నాగేశ్వర్, కోనేరు రంజిత్, సంతోష్‌కుమార్, రతన్‌మల్లేశం, విశ్వనాథ్, ధన్‌రాజ్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి శిశుమందిర్‌లో...

సంగారెడ్డి సమీపంలోని కులబ్‌గూర్ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పురోహితుడు రాజమౌళిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వ్రతాల్లో 60 మంది మహిళలు పాల్గొన్నారు. లోక కల్యాణార్థం సరస్వతి విద్యాపీఠం తరపున రాష్ట్ర వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానాచార్యులు ఎం.నర్సింలుగౌడ్ తెలిపారు. కాగా, పట్టణంలోని రాజంపేట రోడ్డులోని లక్ష్మి ఆయలంలో కూడా భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు.





ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు, లక్ష్మి ఆలయంలో వ్రతాలు చేయిస్తున్న పురోహితుడు శ్యాంసుందర్

గుమ్మడిదలలో కుంకుమార్చనలు

గుమ్మడిదల: శ్రావణ మాసం వచ్చిదంటే ప్రతి ఇంట్లో పండగ వాతావరణమే. ఈ మాసాన్ని ఎంతో పవిత్రమైనదిగా మహిళలు భావిస్తారు. వరలక్ష్మి వ్రతం, రాఖీ పౌర్ణమి, శ్రీకృష్ణాష్టమి మెదలగు పండుగలు ఈ నెలలోనే వస్తాయి. తమ కుటుంబం సుఖశాంతులతో సౌభాగ్యంతో తులతూగాలని ఆయా పండుగల సందర్భంగా పూజలు నిర్వహించి, వ్రతాలను ఆచరిస్తారు. ఈ క్రమంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా గుమ్మడిదలలో మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల గ్రామంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక శ్రీలక్ష్మి సహస్ర నామ కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయ ధర్మకర్తలు సుందరాచార్యులు, నర్సింహాచార్యులు, రంగన్నాచార్యుల ఆధ్వర్యంలో కుంకుమార్చనలు నిర్వహించారు. బొంతపల్లిలోని వీరభద్రస్వామి ఆలయం, ప్రభులింగేశ్వర స్వామి ఆలయంలో మహిళల కుంకుమార్చనలు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గిద్దెరాజు ఇంట్లో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. లక్ష్మిదేవి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పలువురు మహిళలను ఆహ్వానించి పూజలు చేశారు. సాయంత్రం మహిళలు ఒకరినొకరు పసుపు, కుంకుమలను ఇచ్చిపుచ్చుకున్నారు. శ్రావణ శుక్రవారం రోజంతా మహిళలు భక్తి శ్రద్ధలతో గడిపారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన సామూహిక వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

వైభవంగా మూలమహోత్సవాలు

- విద్యాధరి క్షేత్రంలో చండీహోమం, వరలక్ష్మి వ్రతాలు



ఆలయ మండపంలో వరలక్ష్మి వ్రతాలు, అర్చన చేస్తున్న భక్తులు (ఇన్‌సెట్‌లో అమ్మవారు)

వర్గల్ : వర్గల్ శంభుగిరి కొండలపై వెలసిన విద్యాధరి క్షేత్రంలో మూల మహోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో భక్తులు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. విద్యాసరస్వతి జన్మనక్షత్రమైన మూల నక్షత్రం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఉదయం గణపతి పూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ యాగశాలలో చండీ హోమం, ఆలయ మండపంలో లలిత సహస్ర పారాయణం, చిన్నారులకు సాముహిక అక్షర స్వీకారాలు చేయించారు. క్షేత్రంలోని స్వయంభు శంభులింగేశ్వరాలయం, లక్ష్మీగణపతి, శనైశ్చరాలయాలను భక్తులు దర్శించుకున్నారు. క్షేత్రానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ భోజన వసతిని కల్పించింది.

నాచగిరిలో పవిత్రోత్సవాలు

వర్గల్ : వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో హోహం నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచారించి, భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టింది.



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు